


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 517 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ 09- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/



# ఆర్ఆర్ఆర్‌కు మోదీ భూమి పూజ

**-క్యాబినెట్ ఆమోదానికి రంగం సిద్ధమవుతోంది**

**-భూసేకరణకు నిధుల్లేవన్నా.. గడ్కరీకి చెప్పి ఒప్పించాను**

**-వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి**

**-కాంగ్రెస్ విఫల గ్యారంటీలను మాపై రుద్దడమేంటి?**

**-తెలంగాణ బాస్ బీజేపీ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఉప పార్టీలు**

**-మహిళా దినోత్సవం రోజున అఖిలపక్ష సమావేశమా?**

**-ముందస్తు కార్యక్రమాల వల్లే మేం వెళ్లలేదు: కిషన్‌రెడ్డి**

హైదరాబాద్, మార్చి 8 : రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తరభాగం పనులకు త్వరలో ప్రధాని మోదీ భూమిపూజ చేయనున్నారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి తెలిపారు.

## 40 డిగ్రీలకు చేరుకున్న ఉష్ణోగ్రతలు!

**-మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లో 39.8 డిగ్రీలు**



రాష్ట్రంలో భానుడు భగ్గుమంటున్నాడు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. శనివారం 12 జిల్లాల్లో 39 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# అడుగంటుతున్న భూగర్భ జలాలు



కరీంనగర్ వేసవి ప్రారంభంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. ఉష్ణోగ్రత 36 డిగ్రీలకు చేరుకున్నది. భూగర్భ జలాలు అత్యంత వేగంగా పడిపోతూ ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ సంవత్సర ప్రారంభంలో ఉన్న భూగర్భ జలాలకు ప్రస్తుత జలాలకు పోల్చితే మీటరు నుంచి మీటరున్నర లోతుకు పడిపోయాయి. దీంతో మెట్ట ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పనిచేయకుండా పోతున్నాయి. ఒక వైపు భూగర్భ జలాలు అడుగంటడం, కాలువ చివరి భూములకు సాగు నీరందకపోవడంతో పంట పొలాలు ఎండి పోతున్నాయి. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుగా ఉన్న బావులు, బోర్లు అడుగంటి పోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# ఎంపీలంతా ఏకం కావాలి

**-రాష్ట్ర సమస్యలపై రాజకీయాలకతీతంగా పోరాడాలి**

**-అవసరమైతే పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం: భట్టి**

**-అఖిలపక్ష భేటీకి హాజరుకాని బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు.. సీఎం, కేంద్ర మంత్రులూ గైర్హాజరు**

హైదరాబాద్, మార్చి 8 : కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల అనుమతు లు,



నిధులు, విభజన సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకతీతంగా ఎంపీలంతా ఏకం కావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పిలుపునిచ్చారు.



## జోరుగా గుట్కా దందా..

గుట్కా అమ్మకాలు రాష్ట్రంలో నిషేధం. కానీ బహిరంగంగానే ఎక్కడైనా గుట్కా ప్యాకెట్లు దొరుకుతున్నాయి. అడపాదడపా టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేస్తూ గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుంటున్నా అమ్మకాలు మాత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాలో యథేచ్ఛగా సాగుతున్నాయి.

# ఎకరం కూడా ఎండొద్దు




**-సాగునీటి సమస్య రాకూడదు: తుమ్మల**

**-ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష పాల్గొన్న మండలి చైర్మన్‌గుత్తా,మంత్రి కోమటిరెడ్డి**

నల్లగొండ, మార్చి 8 : యాసంగి సీజన్‌లో ఎకరం పంట కూడా ఎండటానికి వీలు లేదని, ఇరిగేషన్, వ్యవసాయాధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి

# కొత్త రైల్వే లైన్లను ఇవ్వండి

**-కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి**

**-కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు**



హైదరాబాద్, శంషాబాద్ రూరల్, వరంగల్, మార్చి8: కాజీపేటను రైల్వే డివిజన్‌గా ఏర్పాటు చేయడంతో పాటు, రాష్ట్రానికి కొత్త రైల్వే లైన్లను మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రులు, ఎంపీలు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మంత్రు లు సీతక్క, కొండా సురేఖ, ఎంపీలు చామల కిరణ్‌కుమార్, కడియం కావ్య..

# 'ఎల్ఆర్ఎస్ రాయితీ'పై సదస్సులు



**-ప్రజల్లో అవగాహన పెంచాలి**

**-కలెక్టర్లు, కమిషనర్లు అంతా పాల్గొనాలి**

**-రియల్ ఎస్టేట్ నిర్వాహకులు, ఏజెంట్లు, దరఖాస్తుదారులు పాల్గొనేలా ప్రోత్సహించాలి.. ప్రభుత్వం ఆదేశాలు**

**-రేపు రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు**

హైదరాబాద్, మార్చి 8 : లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) కింద దరఖాస్తుదారులకు రాయితీ ఇచ్చినా పెద్దగా స్పందన లేకపోవటంతో..

# ఎంపీలంతా ఏకం కావాలి

**-రాష్ట్ర సమస్యలపై రాజకీయాలకతీతంగా పోరాడాలి**
**-అవసరమైతే పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం: భట్టి**
**-అఖిలపక్ష భేటీకి హాజరుకాని బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు.. సీఎం, కేంద్ర మంత్రులూ గైర్హాజరు**

హైదరాబాద్, మార్చి 8 : కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల అనుమతులు, నిధులు, విభజన సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకతీతంగా ఎంపీలంతా ఏకం కావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పిలుపునిచ్చారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతులు గత దశాబ్ద కాలంలో పెండింగ్‌లో ఉండిపోయాయని తెలిపారు. వీటిని రాబట్టడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో పెద్దగా ప్రయత్నాలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గట్టిగా ప్రయత్నం చేసినా ఫలితం ఉండడం లేదన్నారు. వీటిని సాధించుకోవడానికి, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా అన్ని పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శనివారం డిప్యూటీ సీఎం అధ్యక్షతన ప్రజా భవన్‌లో ఎంపీల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కావాల్సి ఉండగా.. ఆయన రాలేకపోయారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కూడా హాజరు కాలేదు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన రాజ్యసభ, లోక్‌సభ సభ్యులు కూడా హాజరు కాలేదు. ఎంపీల సమావేశం నిర్వహిస్తున్నట్లుగా తమకు చాలా తక్కువ సమయంలో చెప్పారని, తాము ముందస్తుగా నిర్ణయించిన కార్యక్రమాలకు హాజరు కావాల్సి ఉన్నందున సమావేశానికి రాలేకపోతున్నామంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ రాశారు. కాంగ్రెసకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతోపాటు ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ భేటీకి హాజరయ్యారు. సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ విలేకరులతో మాట్లాడారు.

**రాజకీయ ప్రయోజనాల కోసం కాదు..**

రాష్ట్ర సమస్యలు, ప్రాజెక్టుల గురించి పార్లమెంటులో అన్ని పార్టీల ఎంపీలూ ప్రస్తావించాలన్న ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని భట్టివిక్రమార్క తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం దీనిని ఏర్పాటు చేయలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలమైనా.. కేంద్రం నుంచి, ఆంధ్రప్రదేశ్ నుంచి రావాల్సిన బకాయిలు రావడం లేదని చె ప్పారు. రాష్ట్ర ఎంపీలంతా కలిస్తేనే వీటిని సాధించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి ఏయే పథకాలకు నిధులడిగాం, ఏయే రాష్ట్రా లు ఎలాంటి ప్రయోజనాలు పొందుతున్నాయి, తెలంగాణ ఎందుకు పొందలేకపోతోందన్న వివరాలను ఎంపీలకు వివరించామని తెలిపారు. రెండు బుక్‌లెట్‌లలో మొత్తం 28 సమస్యలను పొందుపరిచి, ఎంపీలకు అందజేశామన్నారు. ప్రధానంగా రాష్ట్ర విభజన హామీలు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు, వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కు, నవోదయ స్కూళ్లు వంటి పలు సమస్యలకు ఇప్పటివరకు పరిష్కారం లభించలేదన్నారు. పార్లమెంటులో చేపట్టే ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్‌లో రాష్ట్ర అంశాలను మన ఎంపీలు ప్రస్తావించాలని కోరారు. రాష్ట్ర సమస్యలను కేంద్ర ప్రభుత్వం, పార్లమెంటు దృష్టికి తీసుకెళ్లడానికి అవసరమైతే వాయిదా తీర్మానం ప్రవేశపెట్టాలన్న ఆలోచన చేశామని తెలిపారు.



**అందరినీ స్వయంగా ఆహ్వానించాను..**

ఎంపీల సమావేశానికి రావాల్సిందిగా కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్, బీజేపీ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులను తాను స్వయంగా ఆహ్వానించానని భట్టివిక్రమార్క తెలిపారు. అయితే కొన్ని కారణాల వల్ల రావడానికి వీలు కాలేదంటూ కొంత మంది తెలిపారని వెల్లడించారు. తక్కువ సమయంలో సమాచారమిచ్చారంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ ద్వారా తెలియజేశారని పేర్కొన్నారు. మరోసారి ప్రభుత్వం సమావేశం నిర్వహిస్తుందని, బీజేపీ, బీఆర్ఎస్ సభ్యులు ఆ సమావేశానికైనా కలిసి వస్తారని ఆశిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో పార్లమెంటు సమావేశాలకు ముందు సభ్యులందరికీ తగిన సమయమిచ్చి, ముందస్తుగా తెలియజేసి ఎంపీల సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న పార్లమెం టు సమావేశాల ప్రారంభానికి ఒకరోజు ముందు గానీ, సమావేశాల మధ్యలో గానీ ఢిల్లీలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలున్నా ప్రాజెక్టులను సాధించుకురావడంలో విఫలమవుతున్నారన్నారు. తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపుతోందని, కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యమిస్తోందని ఆరోపించారు.

# ఆర్ఆర్ఆర్‌కు మోదీ భూమి పూజ

**-క్యాబినెట్ ఆమోదానికి రంగం సిద్ధమవుతోంది**
**-భూసేకరణకు నిధుల్లేవన్నా.. గడ్కరీకి చెప్పి ఒప్పించాను**
**-వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి**
**-కాంగ్రెస్ విఫల గ్యారంటీలను మాపై రుద్దడమేంటి?**
**-తెలంగాణ బాస్ బీజేపీ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఉప పార్టీలు**
**-మహిళా దినోత్సవం రోజున అఖిలపక్ష సమావేశమా?**
**-ముందస్తు కార్యక్రమాల వల్లే మేం వెళ్లలేదు: కిషన్‌రెడ్డి**

హైదరాబాద్, మార్చి 8 : రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తరభాగం పనులకు త్వరలో ప్రధాని మోదీ భూమిపూజ చేయనున్నారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ రోడ్డును కేంద్రం సూత్రప్రాయంగా మంజూరు చేసిందని, క్యాబినెట్ ఆమోదానికి రంగం సిద్ధమవుతోందని చెప్పారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ (పీపీపీఏసీ) ఏర్పాటు, క్యాబినెట్ ఆమోదం కోసం ప్రక్రియ ప్రారంభం, ఆర్థిక విభాగానికి సంబంధించి త్రైపాక్షిక ఒప్పందం అంశాలపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఇటీవలే కోరామని తెలిపారు. ఆయన వెంటనే స్పందించి అప్పటికప్పుడు ఆదేశాలిచ్చారని పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనులకు రూ.18,750 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినట్లు వెల్లడించారు. ఆర్ఆర్ఆర్‌ను జాతీయ రహదారిగా గుర్తించాల్సిందిగా గడ్కరీని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.6,200 కోట్లతో చేపట్టిన 10 జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయిందని, వీటిని పార్లమెంటు సమావేశాల అనంతరం గడ్కరీ ప్రారంభిస్తారని చెప్పారు. ఆర్ఆర్ఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.2 వేల కోట్లు డిపాజిట్ చేయాల్సి ఉండగా.. కేవలం రూ.100 కోట్లు మాత్రమే ఇచ్చి కేంద్రాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తోందని ఆరోపించారు. దీనిపై తాను ముఖ్యమంత్రికి లేఖ రాస్తే.. జవాబు రాలేదన్నారు. “తమ వద్ద అన్ని నిధుల్లేవని, ప్రస్తుతానికి వంద కోట్లు జమ చేస్తామని, భూ సేకరణ ప్రక్రియ ప్రారంభమైన తరువాత పరిస్థితిని బట్టి మిగతా నిధులు జమ చేస్తామని ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి నాకు లేఖ రాశారు. సాధారణంగా అయితే వందశాతం నిధులు ఒక రాష్ట్ర ప్రభుత్వం డిపాజిట్ చేస్తేనే కేంద్రం ఆయా ప్రాజెక్టులను ప్రారంభిస్తుంది. కానీ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని కేంద్ర మంత్రి గడ్కరీని తాను ఒప్పిస్తే ఆయన అంగీకరించారు. ఇదంతా జరిగింది రేవంత్ సీఎం అయిన కొత్తలో” అని కిషన్‌రెడ్డి వివరించారు.

**ఒక్క సీటు కూడా తగ్గదు..**

డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాల్లో ఒక్క సీటు కూడా తగ్గదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడు, తెలంగాణ సీఎంలు చేస్తున్న ప్రచారమంతా బోగస్ అన్నారు. ఇక కాంగ్రెస్ చేపట్టాలనుకున్న ప్రాజెక్టులను తమను పూర్తిచేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. “సీఎం రేవంత్



ఇచ్చిన హామీలకు అతీ గతీ లేదు. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ప్రాజెక్టులు ప్రతిపాదించి మమ్మల్ని పూర్తిచేయాలని డిమాండ్ చేయడం న్యాయమా?” అని కిషన్‌రెడ్డి అన్నారు. “రాష్ట్ర ప్రజలను మీరు మోసం చేస్తూ మాపై రాళ్లు వేస్తారా? మీ చేతగానితనం, తప్పుడు హామీలు, విఫల గ్యారంటీలను మాపై రుద్దితే ఎలా?” అని మండిపడ్డారు. కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి ఉత్పత్తి ప్రారంభిస్తుందని కేంద్రమంత్రి ప్రకటించారు. 2026 జనవరి 26న ఆధునికీకరించిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను జాతికి అంకితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. కాగా, ‘తెలంగాణ బాస్ బీజేపీ’ అని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఉప పార్టీలుగా మారిపోయాయన్నారు.

**అఖిలపక్ష సమావేశానికి అందుకే వెళ్లలేదు**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడే అఖిలపక్ష సమావేశం నిర్వహించడమేంటని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని తమ పార్టీ ఎంపీలంతా వారి నియోజకవర్గాల్లో ముందస్తుగా నిర్ణయించిన కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉందన్నారు. దాంతో పాటు ముందుగా నిర్ణయించిన అధికార, అనధికార కార్యక్రమాల వల్లే అఖిలపక్ష సమావేశానికి తాము హాజరుకాలేకపోతున్నామంటూ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కకు కిషన్‌రెడ్డి లేఖ రాశారు.

# అడుగంటుతున్న భూగర్భ జలాలు

కరీంనగర్ వేసవి ప్రారంభంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. ఉష్ణోగ్రత 36 డిగ్రీలకు చేరుకున్నది. భూగర్భ జలాలు అత్యంత వేగంగా పడిపోతూ ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ సంవత్సర ప్రారంభంలో ఉన్న భూగర్భ జలాలకు ప్రస్తుత జలాలకు పోల్చితే మీటరు నుంచి మీటరున్నర లోతుకు పడిపోయాయి. దీంతో మెట్ట ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పనిచేయకుండా పోతున్నాయి. ఒక వైపు భూగర్భ జలాలు అడుగంటడం, కాలువ చివరి భూములకు సాగు నీరందకపోవడంతో పంట పొలాలు ఎండి పోతున్నాయి. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుగా ఉన్న బావులు, బోర్లు అడుగంటి పోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. జిల్లా కేంద్రంలో సైతం భూగర్భ జలాలు పడిపోయి నీటి అవసరాలు తీర్చుకునేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

**ఫ జిల్లా వ్యాప్తంగా పరిస్థితి**

జిల్లాలోని గంగాధర మండలంలో జనవరిలో 12.75 మీటర్ల లోతున నీరు లభించగా ప్రస్తుతం 14.34 మీటర్ల లోతుకు జలాలు పడిపోయాయి. చొప్పదండి మండలంలో జనవరిలో 11.12 మీటర్ల లోతు ఉన్న నీరు 12.24 మీటర్లకు పడిపోయింది. రామడుగులో 9.44 మీటర్ల నుంచి 10.62 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోగా, జిల్లాలో సగటున 0.60 మీటర్ల లోతుకు పడిపోయాయి. గత సంవత్సరం ఫిబ్రవరితో పోల్చితే కూడా గతం కంటే అర మీటరు లోతుకు నీరు పడిపోయింది. కరీంనగర్‌లో 8.51 మీటర్ల నుంచి 9.73 మీటర్లకు, కొత్తపల్లిలో 8.15 మీటర్ల నుంచి 9 మీటర్ల వరకు, గన్నేరువరంలో 8.42 మీటర్ల నుంచి 8.72 మీటర్ల లోతుకు, తిమ్మాపూర్‌లో 6.8 నుంచి 8.06 మీటర్లకు నీరు పడిపోయింది.

**ఫ హుజూరాబాద్ డివిజన్‌లో మెరుగ్గా..**

ఆయకట్టు ప్రాంతమైన హుజూరాబాద్ డివిజన్‌లో భూగర్భ జలాల పరిస్థితి మెరుగ్గానే ఉన్నది. ఎస్సారెస్పీ ఆయకట్టుకు వారబంధి పద్ధతిలో నీరు విడుదల చేస్తుండగా, ఆయా ప్రాంతాల్లో సాగునీటికి పెద్దగా ఇబ్బంది లేకున్నా కాలువ చివరి భూములకు మాత్రం నీరందడం లేదు. ఈ ప్రాంతాల్లో రైతులు భూగర్భ జలాల మీద ఆధారపడి సాగు చేసుకోవాల్సి వస్తున్నది. జిల్లాలోని మెట్ట ప్రాంతాలైన గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పైభాగంలో భూగర్భ జలాలు వేగంగా పడిపోతున్నాయి. సాగు, తాగునీటి కోసం బోర్లు అదే పనిగా




నడపాల్సి వస్తుండడంతో మరింత వేగవంతంగా భూగర్భ జలాలు పడిపోతున్నాయి.

**ఫ వాణిజ్య అవసరాలకు పెరుగుతున్న నీటి వినియోగం**

జిల్లాలో రైస్‌మిల్లులు, గ్రానైట్ పరిశ్రమ, ఇతర పారిశ్రామిక వాణిజ్య అవసరాలకు నీటి వినియోగం ఎక్కువవుతుండడంతో కూడా భూగర్భ జలాలను ఇబ్బడి ముబ్బడిగా తోడేస్తున్నారు. మార్చి మాస ఆరంభంలోనే పరిస్థితి ఇలా ఉంటే మే మాసం వరకు భూగర్భ జలాల పరిస్థితి దారుణంగా మారి తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదమున్నది.

## కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి

**-కొత్త రైల్వే లైన్లను ఇవ్వండి**
**-కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు**

హైదరాబాద్, శంషాబాద్ రూరల్, వరంగల్, మార్చి8: కాజీపేటను రైల్వే డివిజన్‌గా ఏర్పాటు చేయడంతో పాటు, రాష్ట్రానికి కొత్త రైల్వే లైన్లను మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రులు, ఎంపీలు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మంత్రు లు సీతక్క, కొండా సురేఖ, ఎంపీలు చామల కిరణ్‌కుమార్, కడియం కావ్య.. కేంద్ర మంత్రిని శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో కలిసి వినతిపత్రాలు అందించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మా ట్లాడుతూ రాష్ట్రానికి కొత్త రైల్వే లైన్లను మంజూరు చేయడంతో పాటు, వాటిని పూర్తిగా రైల్వే నిధులతోనే నిర్మించేలా సహకరించాలని, ప్రస్తుతం కాజీపేటలో కొనసాగుతున్న రైల్వే తయారీ యూనిట్ పనులను వేగవంతం చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరామన్నారు. వరంగల్ చుట్టూ నిర్మిస్తున్న రింగ్ రోడ్డు నిర్మాణంతో పాటు రింగ్ రైల్‌ను నిర్మించే అంశంపై కేంద్రమంత్రి సానుకూలత వ్యక్తం చేశారని తెలిపారు. కాగా, మార్కెట్ నిర్మాణం కోసం వరంగల్ మండలం గిర్మాజీపేట్‌లో సర్వే నెంబర్ 8లోని రైల్వేకు చెందిన స్థలంలో 1.10 ఎకరాలు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ రైల్వే మంత్రికి సమర్పించిన వినతి పత్రంలో కోరారు.

## ‘ఎల్ఆర్ఎస్ రాయితీ’పై సదస్సులు

**-ప్రజల్లో అవగాహన పెంచాలి**
**-కలెక్టర్లు, కమిషనర్లు అంతా పాల్గొనాలి**
**-రియల్ ఎస్టేట్ నిర్వాహకులు, ఏజెంట్లు, దరఖాస్తుదారులు పాల్గొనేలా ప్రోత్సహించాలి.. ప్రభుత్వం ఆదేశాలు**
**-రేపు రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు**

హైదరాబాద్, మార్చి 8 : లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) కింద దరఖాస్తుదారులకు రాయితీ ఇచ్చినా పెద్దగా స్పందన లేకపోవటంతో.. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించి ఈ పథకం గురించి ప్రచారం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. కాగా, శుక్రవారం పొద్దుపోయేవరకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఇదే అంశంపై అధికారులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెలాఖరు వరకూ ఎల్ఆర్ఎస్ రాయితీ పథకం అమల్లో ఉంటుంది. శనివారం నాటి కి 8 రోజుల వ్యవధిలో దాదాపు 8 వేల దరఖాస్తులను ఆమోదించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కోసం ఇప్పటికే 25.68 లక్షల దరఖాస్తులు రాగా, వాటిలో ఆటోమేటిక్ ఫీజు జనరేట్ అయినవి 19 లక్షల వరకు ఉన్నాయి.. ఇంత పెద్ద సంఖ్యలో దరఖాస్తులు కనిపిస్తున్నా.. 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకునేందుకు దరఖాస్తుదారులు ముం దుకు రావట్లేదు. ఈ నేపథ్యంలోనే, దరఖాస్తుదారు లు రాయితీ పథకాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహించేందుకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సదస్సుల్లో కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లు, మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులు పాల్గొనాలని.. రియల్ ఎస్టేట్ నిర్వాహకులు, ఏజెంట్లు, లేఅవుట్లు వేసిన యజమానులు.. దరఖాస్తుదారులను సదస్సులకు వచ్చేలా ప్రోత్సహించాలని ఆదేశించింది.

## 40 డిగ్రీలకు చేరుకున్న ఉష్ణోగ్రతలు!

**-మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లో 39.8 డిగ్రీలు**

రాష్ట్రంలో భానుడు భగ్గుమంటున్నాడు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. శనివారం 12 జిల్లాల్లో 39 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లో 39.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. జగిత్యాల, గద్వాల, పెద్దపల్లి, మంచిర్యాల, నిర్మల్, ఖమ్మం, మంచిర్యాల, రంగారెడ్డి, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడేం, ఆసిఫాబాద్ జిల్లాల్లో 39 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అన్ని జిల్లాల్లోనూ 37 డిగ్రీలకు పైగానే ఎండ తీవ్రత కనిపించింది. వచ్చే 2రోజులు ఎండ తీవ్రత అలాగే ఉంటుందని హెచ్చరించింది. ఒకటి రెండు జిల్లాలు మినహా మిగిలిన అన్నింటికి ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## ఎకరం కూడా ఎండొద్దు

**-సాగునీటి సమస్య రాకూడదు: తుమ్మల**
**-ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష పాల్గొన్న మండలి చైర్మన్‌గుత్తా,మంత్రి కోమటిరెడ్డి**

నల్లగొండ, మార్చి 8 : యాసంగి సీజన్‌లో ఎకరం పంట కూడా ఎండటానికి వీలు లేదని, ఇరిగేషన్, వ్యవసాయాధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వేసవి కార్యాచరణ ప్రణాళికపై సమీక్షా సమావేశం జరిగింది. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఇరిగేషన్ ఇంజనీర్లు నిత్యం ప్రాజెక్టులపై పర్యవేక్షణ చేయాలని, క్షేత్రస్థాయిలో కాల్వలపై పర్యటించాలన్నారు. అందుబాటులో ఉన్న సాగునీరు రైతులకు అందించడానికి పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.వేసవి ముగిసేంత వరకు అవసరమైన తాగునీరు మిషన్‌భగీరథ పథకం ద్వారా అందించేందుకు ఇబ్బంది లేదని, సరఫరా ఇబ్బందులు లేకుండా ఈఎన్‌సీ స్థాయిలో దృష్టి సారించాలన్నారు. మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రాజెక్టుల కాల్వలపై వందలాది మోటార్లు ఏర్పాటు చేయడంతో దిగువ ఆయకట్టుకు నీరందడం లేదని, వీటిని క్రమబద్ధీకరించాల్సి ఉందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇరిగేషన్, విద్యుత్, తాగునీటి సమస్యలు రాకుండా అధికారులు వేసవి ముగిసేంత వరకు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

## జోరుగా గుట్కా దందా..

గుట్కా అమ్మకాలు రాష్ట్రంలో నిషేధం. కానీ బహిరంగంగానే ఎక్కడైనా గుట్కా ప్యాకెట్లు దొరుకుతున్నాయి. అడపాదడపా టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేస్తూ గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుంటున్నా అమ్మకాలు మాత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాలో యథేచ్ఛగా సాగుతున్నాయి. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు గంజాయి పైనే దృష్టి పెట్టడంతో గుట్కా అమ్మకాలపై నియంత్రణ లేకుండా పోయిందనే ఆరోపణలు వస్తున్నాయి. గంజాయి గుట్టుగా రవాణా అవుతుండగా గుట్కా ప్యాకెట్ల దందా జోరుగానే సాగుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాకు పొరుగున ఉన్న రాష్ట్రాల్లో గుట్కాలపై నిషేధం లేకపోవడంతో రవాణా సులభంగా సాగుతోంది. గతంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు లక్షల విలువ చేసే గుట్కాలను స్వాధీనం చేసుకొని పలువురిని అరెస్ట్ చేసిన సంఘటనలు ఉన్నాయి. నామమాత్రపు నిఘాతోనే గుట్కా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే గుట్కా మహమ్మారి బారినపడి ఆరోగ్యాలు పాడుచేసుకుంటున్నారు. మరోవైపు వ్యాపారులు అధిక ధరలతో సొమ్ము చేసుకుంటున్నారు.

**పేర్లు మార్చి అమ్మకాలు..**

జిల్లాలో గుట్కా ప్యాకెట్లకు కొత్త పేర్లు పెట్టి పిలుస్తున్నారు. అర్ఎండీ, ఆర్ఆర్, గోవా, సాగర్ వంటి గుట్కా ప్యాకెట్లకు సినిమా పేర్లు పెట్టి అమ్ముతున్నారు. రూ.5 నుంచి రూ.10 వరకు ఉండే గుట్కా ప్యాకెట్లు రూ.15 నుంచి రూ.20 వరకు అమ్ముతున్నారు. కొన్నిచోట్ల గుట్కా పేర్లతోనే అమ్మకాలు సాగిస్తున్నారు.

# తరిగొప్పుల మండల యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా సుంకరి రవీందర్ యాదవ్

అక్షరవిజేత, తరిగొప్పుల :



తరిగొప్పుల మండల యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన సుంకరి రవీందర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఇందుకు సహకరించిన యాదవ సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. యాదవ సంఘం సమస్యల పై పోరాడే అందుకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటాన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా అధ్యక్షులు తాటికొండ వెంకటేష్ యాదవ్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు చెవుల పరుశరాములు యాదవ్ , నర్మెట్ట మండల అధ్యక్షుడు చెవుల రాజు, యాదవ సంఘం సభ్యులు సుంకరి రాజు గొలుసుల సారయ్య సుంకరి అనిల్ రఘుపతి బూస రజినీకాంత్ రాజు శ్రీధర్ గుండెబోయిన రాజు మల్లేశం కర్రే బాలాజీ మంద మహేష్ సుంకరి సారయ్య గాలి నాగరాజు, సుంకరి సమయ్య తదితర యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా సూర్యాపేట -ఎఫ్ ఐ మేనేజర్ మూర్తి సార్



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

సూర్యాపేట కుడ కుడ బ్రాంచ్ మేనేజర్ గాదె సురేందర్, పైసలో బీసీ గంగరాజు పంతంగి రోజా ఎస్బిఐ వినియోగదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభించి మరియు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఐ మేనేజర్ మూర్తి సార్ మాట్లాడుతూ ఉమెన్స్ డే సందర్భంగా కుడ కుడ స్నేహా నగర్ లో ఎస్బిఐ వారు స్టాఫ్ స్థాపించిన నూతన క్సప్ ( కస్టమర్ సర్వీస్ పాయింట్ ) ను గ్రామ ప్రజలందరు ఉపయోగించుకోగలరని చెప్పడం జరిగింది మరియు బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ 20,000 లోపు డిపాజిట్ విత్ డ్రాల్స్ మరియు అకౌంట్ ఓపెనింగ్ సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ క్సప్ నందు మరియు ఇంకా మరెన్నో సర్వీసెస్ సర్వీసులు అందుబాటులో ఉంటాయని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పంతంగి రోజా సాలయ్య, చల్లమల్ల నరసింహా, సింగు సైదులు, లక్ష్మణరావు వీబీక్ లు సంధ్య, చిట్టెమ్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలి

### - విశ్వకర్మ అధ్యక్షురాలు తాళ్లూరి ఉషారాణి



అక్షర విజేత మునగాల

మునగాల మునగాల మండలం పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాధ ఆశ్రమంలో శనివారం విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ సందర్భంగా మునగాల మండల మహిళ అధ్యక్షురాలు తాళ్లూరి ఉషారాణి కేక్ కట్ చేసిన అనంతరం అనాధాశ్రమం లో ఉన్న అనాధలకు మాతృ సంఘం తరపున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, మహిళా అధ్యక్షురాలు తాళ్లూరి ఉషారాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడినప్పుడే చరిత్రను మార్చిన వారు అవుతారని అన్నారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళా దినోత్సవం అంటే ముందుగా గుర్తొచ్చేది అమ్మ అని, అమ్మను స్మరించుకోవడం చాలా ఆనందంగా ఉందని, మహిళా శక్తి గురించి మాటలు, పాటలు, పద్యాల రూపంలో చెప్పటం చాలా ఎమోషనల్ ఉన్నదని ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ అమ్మను గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ రోజుల్లో మహిళలు అని రంగాలలో ముందు ఉన్నారని వ్యవసాయం, వృత్తి నైపుణ్యం, పారిశ్రామిక , వ్యాపార రంగాలలో, కళలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించడం జరిగిందని అలాగే రాజ్యాంగంలో కూడ మహిళలకు ఫండమెంటల్ రూల్స్, మహిళల హక్కులు చట్టాలు రూపొందించి మహిళలకు సముచిత స్థానం కల్పించారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాశి నాగర్జున, రమాదేవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పూసోజు పద్మ, వెలుద వెంకటప్ప చారి, చందూరి జయప్రద, మోత్కూరు సమాచారం, అన్నపూర్ణమ్మ, బిక్షువమ్మ, రమ్య, నాగరాజు, బంగారపు శ్రీనివాస్,కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంబురాలు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ.. మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తూ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం మహిళ అధ్యాపకులను శాలువాలతో సన్మానించారు. వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీనరసింహం, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా గట్టు శ్రీనివాస్ నియామకం







### - గట్టు శ్రీనివాస్ ని ప్రశంసించి శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట ముద్దుబిడ్డ టేకుమట్ల కన్న బిడ్డ గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ సినియర్ నాయకులు తెలంగాణ పర్యటన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అనుచరుడు గట్టు శ్రీనివాసు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైనారు ఈ సందర్భంగా వారికి సూర్యాపేట పట్టణంలోని వారి స్వగృహంలో పలువురు కాంగ్రెస్ నాయకులు యువకులు అభిమానులు ప్రశంసించి శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు ఈ సందర్భంగా గట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నియమకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , పిసిసి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, షఫీ వుల్లా, ఎడ్ల వీరమల్లు యాదవ్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్, పిల్లల రమేష్ నాయుడు, ఫారుక్, ధర్మ నాయక్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో మహిళా దినోత్సవం వేడుకలు..







### -సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం
### - మహిళలను గౌరవించాలి.
### - నాగేశ్వరరావు, అదనపు ఎస్పీ అడ్మిన్, సూర్యాపేట.
### -అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అదనపు ఎస్పి లు నాగేశ్వరరావు, జనార్దన్ రెడ్డి

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

ఈ సందర్భంగా అదనపు ఎస్పి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ సిబ్బందికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని గౌరవంతో సన్మానించి, జిల్లా పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపామని అన్నారు. అలాగే మహిళలు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని అన్నారు. సమాజం అభివృద్ధి చెందుతుంది, పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు, అక్కడక్కడ మహిళలు కొన్ని రకాల వేధింపులకు గురవుతున్నారని, దీనిపై కేసులు నమోదౌతున్నాయని తెలిపారు. సృష్టి కి మహిళా మూలకారణం అలాంటి మహిళలను ఎల్లప్పుడూ గౌరవించి సముచిత స్థానం కల్పించాలని అన్నారు. పురుషులు అహంకార ధోరణికి పోకుండా మహిళను, ఇల్లాలుని అర్థం చేసుకుని మెలగాలని కోరారు. ఈ కార్యక్రమం నందు ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, డిఎస్పి నరసింహ చారి, ఆర్ ఐ లు నారాయణ రాజు, నరసింహ, ఆర్.ఎస్.ఐ లు సురేష్, రాజశేఖర్, అశోక్, సాయి రాం, మహేష్, ఆర్ మహిళా సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు









### -సూర్యాపేట జిల్లాలో మహిళ నాయకత్వాన్ని ప్రోత్సహించిన జి ఆర్ వివేకవాణి విద్యామందిర్ హై స్కూల్
### -కరస్పాండెంట్ గుడిమల్ల సంతోష్ శర్మ

అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి

సూర్యాపేట:జి ఆర్ వివేకవాణి విద్యామందిర్ హై స్కూల్ లో ఘనంగా మహిళల సాధికారతకు శనివారం జిల్లా కేంద్రంలోని కార్యక్రమంలో కరెస్పాండెంట్ గుడిమల్ల సంతోష్ శర్మ మాట్లాడుతూ మన దేశ మొదటి పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మహిళ కావడం మన యొక్క ప్రత్యేకత వివిధ హోదాలో పనిచేసిన మహిళా నాయకురాలను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపల్ గుడిమల్ల స్వప్న మాట్లాడుతూ సృష్టికి మూలం, జగతికి ఆధారమైన మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. సూర్యాపేట జిల్లాలో మహిళలు ఎంతగానో ప్రోత్సహించారని గుర్తు చేశారు. మహిళలకు , ప్రజా ప్రతినిధులుగా అనేక అవకాశాలు కల్పించి వారిని ముందుకు నడిపించారని చెప్పారు. మహిళలు విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో ముందుకు సాగాలని కోరారు. ప్రతి మహిళా ఈ కార్యక్రమంలో రాణించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల పేరుతో అందజేస్తూ మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. రానున్న రోజుల్లో మహిళ నాయకురాళ్లను ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గుడిమల్ల సంతోష్ శర్మ ప్రిన్సిపల్ గుడిమల్ల స్వప్న పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి.





**-ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్.**
**-10 లక్షల రూపాయలతో బుగ్గతండాలో అభివృద్ధి పనులు ప్రారంభం.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

మంచాల మండలం ఆరుట్ల పరిధిలోని బుగ్గతండ గ్రామంలో ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి నిధుల నుంచి 10 లక్షల కేటాయించినారు. రూపాయలు 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు 5 లక్షల రూపాయలతో ఎస్టి కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లెష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందని, బడుగు బలహీనవర్గాల అభివృద్దే లక్ష్యంగా మా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తేలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కావలి శ్రీనివాస్, లలగారి శ్రీకాంత్, మాజీ వార్డు సభ్యులు తులసి లచ్చిరాం, బుట్టి కృష్ణ, దాసరమోని రమేష్, గుడ్డిమల్ల చంద్రయ్య, తలారి కృష్ణ, శ్రీనివాస్, గణేష్, గోపాల్, నరసింహా, జగన్, నవీన్, శివ తండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ





**-ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ నందు మీడియా సమావేశం నిర్వహించిన జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ మిరియాల రామ కృష్ణ.**

అక్షర విజేత ఖమ్మం:

ప్రత్యేకత మహిళా దినోత్సవం కావున ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ మహిళలకు, మరియు జనసేన పార్టీ వీర మహిళలకు మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసారు.

జనసేన పార్టీ ఆవిర్భవించి మార్చ్ 14తారీఖుతో 12 సంవత్సరాలు పూర్తి చేసుకుంటానా సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి మరియు జనసైనికులందరికీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుతూ ఆనాడు పవన్ కళ్యాణ్ ఎలాంటి సిద్ధాంతంలో పార్టీని స్థాపించారో నేటికీ కట్టుబడి అదేవిధంగా జనసేన పార్టీన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. పార్టీ స్థాపించిన నాటి నుండి తనదైన శైలిలో ప్రజా గలాన్ని వినిపిస్తూ సమస్య పరిష్కారం కోసం ప్రశ్నిస్తూ పరిష్కార మార్గం చూపెట్టడం జరిగింది. ఆనాటి పరిస్థితుల వల్ల ప్రజాక్షేత్రంలో ఓడిపోయిన, వెనకడుగు వేయక విజయం అంటే ఇలా ఉండాలి అని దేశ ప్రజలు తన వైపు చూసేలా చేశారు అధినేత పవన్ కళ్యాణ్ అవినీతి పరిపాలనకు ఆమడ దూరం ఉంటూ, ఆదర్శ పరిపాలన అందిస్తున్నాడు. అలాంటి నాయకుడు వెనక నేను నడుస్తూ, ప్రజలకు సేవ చేయడం నాకు అదృష్టంగా భావిస్తున్నాను, నాలాంటి నాయకులతోపాటు , ఎందరో యువతకు ఆదర్శంగా నిలుస్తున్న అధినేత పవన్ కళ్యాణ్ రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ , మంచి పరిపాలన అందించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ యువత పట్ల అదేవిధంగా తెలంగాణ ప్రజానీకం పట్ల అవసరమైన సందర్భంలో తనకున్న ఇష్టాన్ని వ్యక్తపరుస్తూనే ఉంటారు, పలు సందర్భంలో తెలంగాణరాష్ట్ర ఉద్యమం తణుకు స్పూర్తిని ఇచ్చిందని తన భావాన్ని వ్యక్తం చేయడం జరిగింది. తెలంగాణ ప్రాంతంలో వరదలు వచ్చిన సమయంలో కూడా పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా కోటి రూపాయలు విరాళం ప్రకటించి ఇవ్వటం జరిగింది. తెలంగాణ సమస్యలపై తన దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా గమనిస్తూ జనసేన తెలంగాణ రాష్ట్ర నాయకులకు దిశా నిర్దేశం చేయడం కూడా జరిగింది. తెలంగాణ ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రతి సమస్యపై పోరాడాలని నియోజకవర్గ ఇన్చార్జులను ప్రకటించడమే కాక గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సైతం కొన్ని నియోజకవర్గాలో అతి సామాన్య మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన యువతను ఎమ్మెల్యే అభ్యర్థులను నిలపడం జరిగింది. యువతను ప్రోత్సహించడంలో అధినేత పవన్ కళ్యాణ్ కి యువత పట్ల ఉన్న మక్కువ అర్థం అవుతుంది. నాలాంటి యువతను ప్రోత్సహించిన పార్టీ జనసేన పార్టీ అని మిర్యాల రామకృష్ణ తెలియజేశారు. అలాగే మార్చి 14వ తారీఖున జరిగే ఆవిర్భావ సభకు ఖమ్మం అసెంబ్లీ జనసేన పార్టీ శ్రేణులు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొని అధినేత ఇచ్చే సందేశాన్ని నిశితంగా



గమనించి ప్రజలకు చేరవేయాలని మిరియాల రామకృష్ణ పిలుపునివ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు మరియు జన సైనికులు పాల్గొన్నారు.

**జై తెలంగాణ,జై జనసేన, జై పవన్ కళ్యాణ్ , జైహింద్.**

## శ్రీ ధర్మశాస్తా దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవమునకు సిద్ధం







**-మేకల హనుమంతరావు చైర్మన్ శ్రీ ధర్మశాస్తా అన్నదాన సేవా సమితి ట్రస్ట్ ఖమ్మం నగరం.**

అక్షర విజేత ఖమ్మం

పదవ డివిజన్ చైతన్య నగర్ ఎన్టీఆర్ బైపాస్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ( అయ్యప్ప స్వామి ) దేవాలయంలో అయ్యప్ప స్వామి, విఘ్నేశ్వర స్వామి, నాగరాజు స్వామి, సుబ్రహ్మణ్యస్వామి మరియు మాలికాపురత్తమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం పదహారు మార్చ్ రెండువేల ఇరువై ఐదవ వ సంవత్సరం ఆదివారం ఉదయం పది గంటల ఇరువది ఆరు నిమిషముల నుండి పదకొండు గంటల ముప్పది నిమిషముల మధ్య కేరళ వాస్తవ్యులు తంత్రి బ్రహ్మశ్రీ తక్కే కోరమంగళం దామోదరన్ నంబూద్రి మరియు ఆరాధ్య గురుదేవులు బ్రహ్మశ్రీ పాకతిల్లం నారాయణన్ నంబూద్రి గార్ల చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మేకల హనుమంతరావు తెలిపారు. మార్చి పదిహేడవ వ తేదీ ఉదయం పదకొండు గంటల ముప్పది ఏడు నిమిషముల నుండి మధ్యాహ్నం ఒంటిగంట నలబది నిమిషముల మధ్య ధ్వజస్తంభము మరియు పదునెట్టాంబడుల ప్రాణ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్దెనిమి దవ తేదీ మంగళవారం రోజు ఉదయం పదిగంటల ముప్పది ఐదు నిముషాల నుండి మధ్యాహ్నం ఒంటి గంట నలుబది ఐదు నిమిషముల మధ్య కడుత్త స్వామి కరుప్ప స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవ వ డివిజన్ కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు, పదకొండవ డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమా సతీష్ దేవాలయం ట్రస్టు సభ్యులు వెంపటి సత్యనారాయణ, అట్లూరి మధు, ఆలస్యం నారాయణరావు, టి వి పుల్లంరాజు, సరిపుడి నాగేశ్వరరావు, వేజెండ్ల రవీంద్రబాబు మరియు టెక్నికల్ ఇంజనీర్ నల్లమల సత్యంబాబు పాల్గొన్నారు.

### కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవ వేడుకలు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టౌన్ సీఐ పీ. రాజేంద్రప్రసాద్ మహిళా పోలీస్ సిబ్బంది శ్రీలత, లావణ్య, లక్ష్మి, జ్యోత్న, స్వప్నలను శాలువాలతో సన్మానించి, వారి అంకితభావం ధైర్యసాహసాలను కొనియాడారు. మహిళా పోలీసులు పోలీస్ శాఖలో కీలక భూమిక పోషిస్తూ, సమాజంలో శాంతి, భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు.

## ఉచిత కంటి పరీక్షా వైద్య శిబిరం



అక్షర విజేత నర్సింహులపేట

మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథకం( వెలుగు) కార్యాలయం పక్కన స్త్రీ శక్తి భవనం నందు 12-03-2025,న బుధవారం రోజున ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ శంకర హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది, కంటి పరీక్ష నిపుణులచే కంటికి సంబంధించిన అన్ని రకాల సమస్యలను పరీక్షించెదరు, కావున మండలంలోని అన్ని గ్రామాలలో కంటి సమస్యలతో బాధపడుతున్నటువంటి వారు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాను పత్రికా సమావేశంలో వెల్లడించారు

## ఉత్తమ సేవలను అందించిన మహిళలను సత్కరించిన పంచాయతీ కార్యదర్శి.




అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముక్కునూరు గ్రామపంచాయతీలో ప్రతిభ కనబరిచిన మహిళలను ముకునూరు కార్యదర్శి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొట్టమొదటిసారిగా 1911 లో ప్రారంభించడం జరిగింది. నేటితో 114 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముక్కునూరు గ్రామపంచాయతీలో ప్రజలకు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచి సేవలందించిన ఉత్తమ మహిళలను పంచాయతీ మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇక ముందు కూడా మహిళలు పురుషులతో పాటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలపడం జరిగింది.

## మహిళలు వ్యాపారాల్లో రాణించాలి



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణం సర్ సిల్క్ కాలనీలోని రామకృష్ణ వివేకానంద సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే హరీశ్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయి మాట్లాడారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి, నలుగురికి ఉపాధి కల్పించే స్థితిలో ఉండాలని ఆకాంక్షించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలి.....**

**-అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్**

అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:



మంచిర్యాల జిల్లా లోని మహిళలు అన్ని రంగాల్లో రాణించి సాధికారత సాధించేలా ముందుకు నడవాలనీ అంజనేపుత్ర రియల్ సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని చున్నం బట్టి వాడలో గల సంస్థ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అమ్మగా, ఆలిగా,ఆలిగా పోరాట జ్వాలవై, ఆశయాల బాటవై, ఈసృష్టికి మూలమై, మానవుడి మనుగడకు ప్రాణమై, అన్నిట్ల సగభాగమై, ఆదేరువై, ఆధరణై, అనునిత్యం అండగా ఉంటున్న ఆడబిడ్డలందరూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ డైరెక్టర్ లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భవన్ లో తెలంగాణ ఎంపీల సమావేశంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అంశాలపై చర్చించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### -కేంద్రం.. పెండింగ్ అంశాలను పరిష్కరించాలని పార్లమెంటులో గళం విప్పుతామన్న రామ సహాయం




**అక్షర విజేత ఖమ్మం:**

కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి శనివారం హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ ఎంపీల సమావేశంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు. మొత్తం 28 అంశాలపై చర్చలు జరిగి ప్రతిపాదనలు రూపొందించగా.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించిన కీలక అంశాలపై రఘురాం రెడ్డి ప్రస్తావన తెచ్చారు.అందులో కొన్ని ఇలా..పారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలి. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా( ఏఏఐ ) ప్రత్యేక బృందం సర్వే కూడా పూర్తయినందున.. తదుపరి చర్యలు చేపట్టాలి పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదించిన రెండు రైల్వే లైన్లను మార్చాలి. డోర్నకల్ నుంచి మిర్యాలగూడ ( జాన్ పహాడ్), గద్వాల్ బీజీ రైల్వే లైన్ అలైన్మెంట్ పున: పరిశీలించాలి.ప్రత్యామ్నాయంగా డోర్నకల్ వెన్నారం, మన్నెగూడెం.. మరిపెడ, మోతె మీదుగా తుది అలైన్మెంట్ మంజూరు చేయాలి. ఉభయ జిల్లాల్లో చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి. ఖమ్మం – దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే, కోదాడ– ఖమ్మం హైవేలకు సంబంధించి గతంలో సూచించిన సమస్యలు పరిష్కరించాలి. ఎన్ హెచ్ 65 జగ్గయ్యపేట వయా వైరా నుంచి కొత్తగూడెం వరకు జాతీయ రహదారిగా ప్రకటన చేయాలి. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న మేరకు బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి. వెనుకబడిన, ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్డు, రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలి.

## బీసీ,ఎస్సీ,ఎస్టీలను ఏకం చేసి రెడ్డిలకు బుద్ధి చెప్తాం... తీన్మార్ మల్లన్న.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

తీన్మార్ మల్లన్న, సూర్యాపేట టైగర్ వట్టి జానయ్య యాదవ్ ను హైదరాబాద్ క్యూ న్యూస్ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టు చీమల రామకృష్ణ యాదవ్, ఉప్పరి గూడ సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ క్యామ శంకరయ్య కురుమ, చర్ల పటేల్ గూడా మాజీ సర్పంచ్ కాళ్లే గణేష్ కురుమ లు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలను ఏకం చేసి రెడ్డిల రెడ్డిలకు బుద్ధి చెబుతామని, 70 ఏళ్ళు గా రాజ్యాధికారాన్ని చేతిలో పెట్టుకున్నది చాలని ఇకపై వచ్చేది బీసీల రాజ్యమేలని 42 శాతం ఉన్న బీసీలను ఏకం చేసి రానున్న పంచాయతీ ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని అన్నారు. ఇబ్రహీంపట్నం ఫార్మా సిటీ తొలగించి రైతులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటామని, ఇబ్రహీంపట్నంలో బీసీలు అధిక సీట్లలో గెలుపొందేందుకు కృషి చేస్తామన్నారు.

## పాస్టర్ అమ్మలకు ఉత్తమ అవార్డుల ఎంపిక ప్రధానోత్సవము.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

తెలంగాణ రాష్ట్రంలో శనివారం నారాయణగూడ బాప్టిస్ట్ చర్చిలో మహిళా దినోత్సవ సందర్భంగా , ఉత్తమ సేవకురాన్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గము నుండి ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం నుండి– రెంటల నిర్మల (పాస్టర్ అమ్మ, సమాజ సేవకురాలు), దయామని ఆశీర్వాదం (మంచాల మండలం ), ముచ్చర్ల భారతమ్మ, ముచ్చర్ల ఎలీషా బెత్ క్రిస్టఫర్ (యాచారం మండలం), అబ్దుల్లాపూర్మెట్ పాస్టర్ అమ్మలను, తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం క్రిస్టియన్ అసోసియేషన్ క్రిస్టియన్ కోఆర్డినేటర్ అభినందనలు తెలియజేశారు.







## టీఎన్జీవోస్ యూనియన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు












**అక్షర విజేత ఖమ్మం :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎన్జీవోస్ యూనియన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఈరోజు టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో మహిళా దినోత్సవంను పురస్కరించుకొని పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు ఉదయం నుండి సాయంత్రం వరకు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆహ్లాదకర వాతావరణంలో ఆనందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీజెఎసి సెక్రెటరీ జనరల్ , టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు పాల్గొని మహిళలు పోరాటం ద్వారానే తమ హక్కులను సాధించుకుంటారని అన్ని రంగాల్లో ముందుంటున్నారని ఇదే ఒరవడి కొనసాగించి తమ సామర్థ్యం నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళా ఉద్యోగుల సమస్యల పట్ల ఎప్పుడైనా తనని సంప్రదించవచ్చని వాళ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి మాట్లాడుతూ ఎక్కువ సంఖ్యలో మహిళలు ఉన్న తమ వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకి అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు .స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ మహిళా సాధికారతకి తన వంతు కృషి చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ మహిళా విభాగం చైర్ పర్సన్ జి.మృదుల, కన్వీనర్ బి.వి. సుబ్బమ్మ టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొనిదెన శ్రీనివాస్, ట్రెజరర్ వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షురాలు లలిత కుమారి, జాయింట్ సెక్రెటరీ శీలం రాధికా రెడ్డి కార్యవర్గ సభ్యురాలు నెల్లూరి విజయ,నాగలక్ష్మి,మహిళా విభాగం కార్యవర్గం వెంకటమ్మ, భావన వెన్నెల, కోమలి,శ్రావణి, సుజాత,జోష్న ,హసీనా, వసంత, రమ్య, రాంబాయి, షేక్ జరీనా, పద్మావతి, శ్యామల, లక్ష్మి, మాధురి, నాగలక్ష్మి, ఫాతిమా ఫార్వీన్ ,మాణిక్యం, రమాదేవి, పార్వతి, హిమబిందు మొదలగువారు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం.. రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు








### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్

### -జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**అక్షర విజేత ఖమ్మం:**

రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం చేపట్టిన జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. గత లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో 10 వేల 500 కేసులు పరిష్కరించినట్లు, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ లోక్ అదాలత్ లో 12 వేల కేసులు పరిష్కారానికి లక్ష్యంగా నిర్దేశించినట్లు, భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. లోక్ అదాలత్ పురస్కరించుకుని జిల్లాలోని కోర్టుల్లో 9 లోక్ అదాలత్ ప్రత్యేక బెంచ్ లు ఏర్పాటుచేస్తామన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లోక్ అదాలత్ కేసులకు సంబంధించి ప్రమాదంలో భర్త మరణించిన వసంత కు 14 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, ఉషారాణి–శివ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి కె. ఉమాదేవి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెరేళ్ల శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం శుభాకాంక్షలు

### -శాస్త్ర స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట్ ఈరోజు కార్యక్రమంలో శాస్త్ర స్కూల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మన దేశం మొదటి పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము మహిళ కావడం ప్రత్యేక సందర్భంగా ఆదేశాల మేరకు మహిళా కార్యక్రమం చేసి వారిని గౌరవంతో కరస్పాండెంట్ , చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు . అలాగే మహిళలు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని అన్నారు. సమాజం అభివృద్ధి చెందుతుంది, పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు, అక్కడక్కడ మహిళలు కొన్ని రకాల వేధింపులకు గురవుతున్నారని, దీనిపై తెలిపారు. సృష్టి కి మహిళా మూలకారణం అలాంటి మహిళలను ఎల్లప్పుడూ గౌరవించి సముచిత స్థానం కల్పించాలని అన్నారు. పురుషులు అహంకార ధోరణికి పోకుండా మహిళను, ఇల్లాలుని అర్థం చేసుకుని మెలగాలని కోరారు. ఈ కార్యక్రమం కరస్పాండెంట్ చంద్రశేఖర్ ప్రిన్సిపల్ కరుణ పుష్పలత సునీత ఉపాధ్యాయిని బృందం విద్యార్థులు పాల్గొన్నారు



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా డాక్టర్లకు సన్మానం

### -గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కమిటీ



**అక్షర విజేత ఖమ్మం:**

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళల దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా మహిళా వైద్యురాలను శాలువాలతో అందరు కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఉపాధ్యక్షుడు నారపోగు సుదర్శన్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు పిడియాల భాస్కరరావు ఉపాధ్యక్షుడు పి తిరుపతిరావు ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు కార్యవర్గ సభ్యులు జి గిరి ,ఏసుబాబు,మహిళా ప్రచార కార్యదర్శి మధుప్రియ, కల్పన, నాగమణి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు

**అక్షర విజేత వీపనగండ్ల:**

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు లేకపోతే సృష్టి నిర్మాణం లేదని, మహిళలు అన్ని రంగాలలో ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఇది చాలా శుభ పరిణామం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి, గోపి, కావలి మహేష్, ఎత్తం కృష్ణయ్య, రాజు, వెంకట్ రెడ్డి, రాజు, మాజీ రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, ముంత శివ, సిపిఎం పార్టీ నాయకులు నక్క ఈశ్వర్, ఆశన్న, రామకృష్ణ తదితరులు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు





**-కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు**

**అక్షర విజేత వర్ధన్నపేట**

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.శనివారం వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట మండల,టౌన్ పరిధిలోని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులు 21 మందికి 21లక్షల 2 వేల 436 రూపాయల విలువ చెక్కులను, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ 33 చెక్కులు 8లక్షల 87వేల 500 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఎల్ఓసిల ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి 60 మంది లబ్ధిదారులకు 2కోటి 25లక్షల 19 వేల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులు నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 1500 చెక్కులు సుమారు 5కోట్ల 39 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా 1483 మంది లబ్ధిదారులకు 14 కోట్ల 84 లక్షల 72 వేల 28 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశములు కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం చేత కృషి చేస్తామన్నారు.గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు.బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు.నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం,సీఎంఆర్ఎఫ్ లో బీఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడ్డారని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పార్టీలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,వరంగల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు తూల్ల రవి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్, మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్, తుమ్మల రవీందర్,నాయకులు బండారి సతీష్ గౌడ్, మహిళా నాయకులు తీగల సునీతా గౌడ్,పాక సుజాత, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాకారం





**-ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు**

**-ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నాగరాజు,జిల్లా కలెక్టర్ సత్య శారద**

**అక్షర విజేత వర్ధన్నపేట**

పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాకారం అవుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.శనివారం మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవితో కలిసి హాజరై ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెందకూడదని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందల ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు,బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో

అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి,సీఈఓ,హౌసింగ్ పీడీ,డిఈ,ఎంపీడీవో వెంకటరమణ,ఎంపీఓ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తాండూర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో







**-అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

**-మహిళలు ఓర్పు, సహనం, దయ, క్రమశిక్షణలకు ప్రతిక**

**-ఏఎంసిలో మహిళా ఉద్యోగుల కీలకపాత్ర**

**-తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి**

**-పాల్గొన్న మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి**

**అక్షర విజేత, తాండూరు**

మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడాలి.తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి అన్నారు. శనివారం తాండూరు మార్కెట్ కమిటి కార్యాలయంలో చైర్మన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చైర్మన్ బాల్ రెడ్డితో పాటు మున్సిపల్ మాజీ, కౌన్సిలర్ పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి పాల్గొన్నారు. వారి సమక్షంలో మార్కెట్ కమిటిలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులు జేఎంఎస్ వెంకటమ్మ, అటెండర్ పద్మ, వాచ్ మెన్ లక్ష్మీ, సెక్యూరీటీ గార్డు బి.లక్ష్మీలను ఘనంగా సన్మానించారు. కొత్త దుస్తులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు మార్కెట్ కమిటి రాష్ట్రంలోనే విశేషమైన సేవలను అందిస్తుందని అన్నారు. తాండూరు పరిసర ప్రాంతంలో తాండూరు మార్కెట్ కమిటి ద్వారా రైతులకు మేలు చేస్తూ మార్కెట్ కమిటిని అగ్రగామిగా నిలపడంలో మహిళ ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. అందుకే అభివృద్ధిలో మహిళలకు



అగ్రస్థానం అందుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, డైరెక్టర్లు అజ్మత్, విజయ్ భాస్కర్ రెడ్డి, తులసీ నాయక్, రాజు, భగవాన్ కరీం, మొగులప్ప, జర్నప్ప, గంజ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి పటేల్ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి







## -మహిళలను సన్మానించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ - అన్నపూర్ణ దంపతులు

**అక్షర విజేత కామేపల్లి :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండలం పందితాపురం లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అంగన్వాడీ మహిళలకు,

ఆశా వర్కర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ స్త్రీ దేవునికి ప్రతిరూపంగా కనిపించని దేవత కంటే కనపడే అమ్మ గొప్పదని, ఒక స్త్రీ ఒక భార్య లాగా ఒక తల్లి లాగా ఒక చెల్లి లాగా తన ఇంటికి సమాజానికి వెలుగులను పంచుతున్న స్త్రీమూర్తులను గౌరవించుకోవడం మన సాంప్రదాయమని, స్త్రీని అవమానించడం వలన మహాభారత యుద్ధం, జరిగిందని, రావణాసురుని వద జరిగిందని, అలాంటి స్త్రీమూర్తులని గౌరవించుకోవడం చాలా గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సహజంగా స్త్రీకి సహనం, మానవత్వం, ఓర్పు పురుషుడి కంటే చాలా ఎక్కువని, ఆనాడు మొదట దేవతామూర్తులకే భగవంతుడు ప్రాధాన్యమిచ్చాడని, అందుకే ముందు మనమంతా లక్ష్మీనారాయణ, పార్వతి పరమేశ్వరులు, రాధాకృష్ణులు అనిపించుకుంటాము. ఈనాడు మహిళలు క్రీడలలో, రాజకీయాలలో సాంకేతిక రంగాలలో, ఉద్యోగ బాధ్యతలలో ఒక్కటేమిటి అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, పురుషులకు దీటుగా విజయం సాధిస్తున్నారని అభివర్ణించారు. ఇంకా మన దేశం లో స్త్రీలకు రక్షణ లేకపోవడం, చాలా దురదృష్టకరమని, తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని దానిలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రాబోయే రోజులలో 33% రిజర్వేషన్ కల్పించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదిలక్ష్మి,నాగ, బసవమ్మ వెంకటమ్మ, సొందుబి, లక్ష్మి, ప్రమీల, దర్గా, రామలక్ష్మి, అరుణ, కవిత, అంజమ్మ నాగమణి, రత్న, కమల, ఆరోగ్యం, మంగతాయిఅన్నపూర్ణ, ధనలక్ష్మి, నీల, మరియు గ్రామ పెద్దలు బానోతు నరసింహ నాయక్ శీలం పుల్లయ్య మేకల మల్లికార్జునరావు, బాదావత్ నాగరాజు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# తాండూరు ఆర్టీసీలో మహిళ దినోత్సవం వేడుకలు












## -ఆధునిక మహిళలకు ముందు తరాల మార్గదర్శకులు
## -నియోజకవర్గం మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
## -ఆర్బీఓఎల్ ఎండీ బుయ్యని సరళా రెడ్డి

**అక్షర విజేత, తాండూరు**

తాండూరు నియోజకవర్గ మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపిన.ఆర్బీఓఎల్ ఎండీ, బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి, శనివారం తాండూరు పట్టణం ఆర్టీసీ డీపోలో జరిగిన అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలకు మాజీ కౌన్సిలర్ అనురాధ తో కలిసి సరళా రెడ్డి హాజరయ్యారు. ఆర్టీసీ మహిళ ఉద్యోగులతో కలిసి కోలాహలంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ రంగంలో మహిళలు తమవంతు సేవలను అందించడం అభినందనీయమన్నారు. ప్రగతి చక్రంలో మహిళలు మార్గదర్శకులు కావాలని అభిలాషించారు. ప్రతి మహిళ సంకల్పంతో ముందుకు సాగేలా ఆర్టీసీ మహిళలు నిదర్శనంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యకరమంలో మాజీ కౌన్సలర్లు అనురాధ, బంటారం లావణ్య, డీపో అధికారులు, మహిళ ఉద్యోగులు, కండక్టర్లు పాల్గొన్నారు.

# మహిళామూర్తులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుండి మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడమే ధ్యేయంగా, వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తుంది అని అన్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా..మహిళలకు మెరుగైన ప్రమాణాలు..500 రూపాయలకే గ్యాస్ సిలిండర్..200 యూనిట్ల ఉచిత విద్యుత్..రూ. పది లక్షల ప్రమాద భీమా..వ్యాపారవేత్తలుగా మహిళలు..1000 %వీఓ% సోలార్ పవర్ ప్లాంట్లు..ఇండస్ట్రియల్ పార్కుల్లో 5% ప్లాట్లు..జిల్లాకో పెట్రోల్ బంకు..106 షాపులతో ఇందిరా మహిళా శక్తి బజార్..మహిళలకు స్వయం ఉపాధి:196 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు..విద్యార్థులకు యూనిఫాంల తయారీ.. 22 ఇందిరా మహిళా శక్తి భవనాలు.. మీ సేవా కేంద్రాలు ఏర్పాటు..మహిళామణులకు అవకాశాలతో అందలం..ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం.. డైరీ సహకార రంగంలో 40 వేల మంది సభ్యులకు శిక్షణ...ఈవెంట్ మేనేజ్మెంట్ కోర్సులో శిక్షణ..అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను చేస్తూ బిన్న రంగాల్లో బిన్న ప్రణాళికలతో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తున్నది అని అన్నారు. మహిళలు ఎదిగేలా మహిళ లను గౌరవించేలా, మహిళా మూర్తులకు అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, మరొకసారి మహిళామూర్తులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రజా ప్రభుత్వంలో గ్రామాలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది

## -తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



**అక్షర విజేత వీపనగండ్ల:**

వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో గ్రామ ప్రజల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఒక ప్రైవేటు హోటల్ దగ్గర గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామ ప్రజలు గ్రామంలోని సమస్యలు చెప్పేటప్పుడు మంత్రి ఓపికతో విన్నారు. ఇటీవల సిసి రోడ్లకు, మురుగు కాల్వల నిర్మాణం కోసం, మిషన్ భగీరథ త్రాగునీరు పైప్ లైన్ నిర్మాణం పనులకు కోసం నిధులు మంజూరు చేయించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సింగోటం గోపాల్ దీన్నే రిజర్వాయర్ లింక్ కాలువ నిర్మాణాలను త్వరగా చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు. గ్రామంలోని రైతుల పంటలకు సాగునీరు చివరి ఆయకట్టు వరకు ఇవ్వాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలు చెప్పిన సమస్యలను ఓపికతో విన్న మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని త్రాగునీరు సాగునీరు సమస్యలు లేకుండా చూడాలని చరవాణి ద్వారా అధికారులతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లి కృష్ణారావు హామీతో దీక్ష విరమించిన సిపిఎం పార్టీ నాయకులు

## -గ్రామ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన జూపల్లి కృష్ణారావు..!!



**అక్షర విజేత వీపనగండ్ల:**

సిపిఎం గోపాల్ దీన్నే గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని మార్చి 7,8 తేదీలలో గ్రామంలోని బస్టాండ్ దగ్గర రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు దీక్ష శిబిరాన్ని సందర్శించి సమస్యలపై ఇచ్చిన వినతి పత్రాన్ని తీసుకుని పరిశీలన చేసి, పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి గతంలో మూడు బస్సుల రవాణా సౌకర్యం ఉండేదని,ఇప్పటికి ఒక బస్సు మాత్రమే గ్రామానికి వస్తుందని దీనివల్ల ప్రజలు జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి పనుల నిమిత్తం రవాణా చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామానికి వివిధ సమయాల ప్రకారం మూడు బస్సులు నడపాలని, గోపాల్ దీన్నే నుంచి పుల్గర్ చర్ల, కల్వరాల, గోవర్ధనగిరి గ్రామాలకు లింకు బీటీ రోడ్లు నిర్మించాలని, 357 సర్వే నెంబర్ భూ సమస్యను పరిష్కరించాలని. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రికి తెలిపారు. ఇప్పటికీ కొంతమంది రైతులకు రుణమాఫీ ,రైతు భరోసా ఇవ్వలేదని వెంటనే అందరికీ వేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సమస్యలు చెప్పుకోవడానికి వీలు లేకుండా నిర్బంధాలు ఉండేవని గుర్తు చేశారు. అనంతరం దీక్షలో కూర్చున్న సిపిఎం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, సిపిఎం గ్రామ నాయకులు శేఖర్ రెడ్డి, వెంకటయ్య, నిరంజన్, భాస్కర్, రంగస్వామి గౌడ్, చంద్రయ్య, రాముడు, కురుమయ్య, అబ్దుల్లా, కృష్ణయ్య, వెంకటేష్ ,మౌలాలి, నారాయణ, వెంకట రాజయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామంలో రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సత్య శారద దేవిని సన్మానించిన యూత్ కాంగ్రెస్ నేత కుల్ల యాకాంతం




**అక్షర విజేత వర్ధన్నపేట**

:వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవిని యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.శనివారం మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ళ భూమి పూజ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా కలెక్టర్ సత్య శారద దేవిని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## విజయవంతంగా అంతర్జాతీయ మహిళ పోరాట దినం స్త్రీసంఘటన ఆధ్వర్యంలో నిర్వహించిన సభ



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

స్త్రీ, పురుషుల సమాన హక్కుల కోసం మహిళల పై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని దోపిడి పీడనకు అగత్యాలకు వ్యతిరేకంగా సంఘటితమై ఐక్యంగా ఉద్యమించాలని అఖిలభారత కిసాన్ కార్మిక రైతు కూలీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ప్రసాద్ అన్న అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు జిల్లా రైతు కూలీ సంఘం కార్యాలయంలో పొట్లూరి పద్మక్క అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా పోరాట దినం ఘనంగా నిర్వహించారు.

ఈ సభలో వక్తలుగా అఖిల భారత కిసాన్ సభ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ప్రసాద్ అన్న పాల్గొని మాట్లాడారు. ప్రసాద్ అన్న మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా పోరాట దినం యొక్క ఆవశ్యకతను పోరాట చరిత్రను ఈ సభను ఉద్దేశించి వివరించారు.

సమాజంలో మహిళలపై జరుగుతున్న అగత్యాలను అరాచకాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో మహిళా హక్కులను కాపాడాలని మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళ స్వేచ్ఛ, సమానత్వం సాంఘిక ఆర్థిక సమానత్వం కోసం మహిళలు చైతన్య వంతులై ప్రగతిశీల భావ జాలంతో ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఆదివాసి నాయక పోడు మహిళ సంఘ నాయకురాలు థైనేని సరోజన మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో అమ్మాయి లపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కఠినమైన చట్టాలు అమలు చేయాలన్నారు. అమ్మాయిలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సమాజంలో మహిళ యొక్క పాత్ర చాలా కీలకమైందని మహిళలు తమ హక్కుల కోసం ఐక్య పోరాటాలు చేయాలని ఆమె సభను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది మహిళలు హాజరయ్యారు. కార్యక్రమంలో అరుణోదయ కళాకారులు ఆలపించిన మహిళా చైతన్య గీతాలు సభను ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో లలితక్క, ఝాన్సీ, పద్మక్క తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



అక్షర విజేత వర్ధన్నపేట

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని జన జాగృతి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగిన జాతీయ మహిళా సమాఖ్య సమావేశానికి ఇల్లంద గ్రామం నుండి హాజరైన ఎడ్ల అరుణ,మహిళా సంఘాలలో చురుగ్గా సేవలందిస్తున్న కోదాటి రేణుక ఐకేపీ సీసీ,చీపురు దేవేంద్ర సీసీ,ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అనే పనులు నిర్వహిస్తున్న సమ్మెట రేణుక,ఆరోగ్య కార్యకర్తలైన ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు,అనునిత్యం గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులు,స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేస్తున్న మహిళలకు ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. అదేవిధంగా గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలోని ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి, విద్యార్థులకు పెన్నులను బహుకరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మహిళలు వారి వారి అనుభవాలను,చేస్తున్న సేవలను ఒకరికి ఒకరు గుర్తు చేసుకుంటూ భావాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి వేదిక కన్వీనర్ మోడెం కుమారస్వామి,బాధ్యులు నకెరకంటి వసంత,రాయపురపు కుమారస్వామి, నాంపల్లి యాకయ్య,జోగుల ఎల్లస్వామి,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సన్ రైజర్స్ హైస్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

సన్ రైజర్స్ హైస్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు మాట్లాడుతూ, సమాజానికే మహిళలు కీలక పాత్ర పోషించించాలని అన్ని రంగాలలో ముందుండాలని, మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలని, తల్లిగా, భార్యగా, అక్కగా, చెల్లిగా, వారి బాధ్యతలను నిర్వర్తిస్తూనే సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు బి. లావణ్య, జి .సుమలత, ఎం. సోనియా టి. భవాని, జే. రజిత,ఆర్. రేష్మ, ఎస్ .స్వర్ణలత, కే. లావణ్య ,డి. భవాని, ఏ. సుజాత మరియు బోధనేతర మహిళా సిబ్బందిలను కూడా ఘనంగా సన్మానాలు చేసి వారిని గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్దన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





## జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నందు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





### -దొబ్బల సౌజన్య జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

అక్షర విజేత ఖమ్మం :

ఖమ్మం జిల్లా సంజీవరెడ్డి భవన్ నందు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచినారు అనంతరం మహిళలందరుకు శుభాకాంక్షలు తెలియజేసిన దొబ్బల సౌజన్య..ఈ సందర్భంగా దొబ్బల సౌజన్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ఈరోజు మహిళా దినోత్సవ సందర్భంగా డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు సెర్ఫ్ ద్వారా ఆర్టీసీ బస్సులు ఇచ్చి వారి అభ్యున్నతకు కృషి చేస్తుందని వడ్డీ లేని రుణాలు ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడుతుందని మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని కల్పించే వారి ప్రయాణాన్ని సుఖవంతం చేయడానికి కంకణం కట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళల పట్ల ఉన్న గౌరవాన్ని మహిళా దినోత్సవ సందర్భంగా కొనియాడారు ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వానికి మహిళల తరఫున ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు మహిళా కాంగ్రెస్ నాయకులు మందపల్లి నాగమణి, బలుసు లక్ష్మి, కె సుగుణ, స్వరూప,నీలవేణి, మంగ,శ్రీకలా రెడ్డి,ఊరుకోండ చంద్రిక,సుగుణ,ప్రగతి, భవాని,గోవిందమ్మ,సమీరా, రమాదేవి, దివ్య, రమ,రాజ్యలక్ష్మి, సుకన్య, జ్యోతి, భద్రకాళీ, ఉమాదేవి,ఆదిలక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

## కోనారెడ్డి చెరువు ఆక్రమణపై చర్చకు కాంగ్రెస్ నాయకులు సిద్ధమా





### -ఆధారాలతో నిరూపిస్తామని సవాల్ విసిరిన బిఆర్ఎస్ నాయకులు

అక్షర విజేత వర్ధన్నపేట

కోనారెడ్డి చెరువు ఆక్రమణపై చర్చకు కాంగ్రెస్ నాయకులు సిద్ధమా అని బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి సవాల్ విసిరారు. శనివారం

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు అక్రమణకు గురైందని చెప్పి ఇటీవల జరిగిన ప్రెస్ మీట్ లో చెప్పడం జరిగిందని దానిలో భాగంగానే ఆర్టిఐ ద్వారా మండల తహసీల్దార్ కార్యాలయం నుండి తీసుకున్న సమాచారం మేరకు వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు మత్తడి 234 మీటర్లు ఉండగా ప్రస్తుతం అది 50 మీటర్లకే పరిమితమైందని,మిగతా భూమి అక్రమణకు గురైంది అని తెలిపారు. అదేవిధంగా కోణారెడ్డి చెరువు నుండి దమ్మన్నపేటకు వెళ్లాల్సిన దారి కూడా అక్రమణకు గురి కావడం జరిగిందన్నారు. సుమారు 487 ఎకరాలు విస్తీర్ణం గల కోనారెడ్డి చెరువు చుట్టుప్రక్కల అక్రమణకు గురైందని చెప్పడం జరిగిందన్నారు. అదే మాటకు తాము కట్టుబడి ఉన్నామని,దీనిపైన తమ దగ్గర ఉన్న ఆర్టిఐ ప్రతులు మీడియాకు ఇవ్వడం జరుగుతుందని,కాంగ్రెస్ నాయకులు కోరినట్లయితే వారికి కూడా ఎప్పుడంటే అప్పుడు ఇస్తామని, సవాల్ కు కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్,ఆత్మ మాజీ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు,దేవస్థానం మాజీ చైర్మన్ సిలివేరు కుమారస్వామి యాదవ్,తుమ్మల యాకయ్య,మార్త సారంగపాణి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండీ ఆజిమ్,యూత్ అధ్యక్షులు తిరుపతి సురేష్,మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్,పిట్టల రాజు,కందుగుల నరసయ్య,కొండేటి సంపత్,సింగర పోయిన రాజశేఖర్,తుమ్మల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐరిస్ ఒలింపిల్ స్కూల్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట్ విద్యానగర్ ఇరిస్ ఒలంపియాడ్ స్కూల్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ మన్నె మురిధర్ ప్రిన్సిపల్ బోధ అనసూయ జ్యోతి ప్రవళిక అస్మ రాధిక నవ్య సృజన భవాని అటెండర్ శ్రీనివాస్ ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు, ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఎడ్యుకేషన్ మినిస్టర్ ఎస్ కే ఆయన్ సాహ కలెక్టర్ ధరన్ తేజ్ కన్నా డి ఈ ఓ లక్ష్మి పర్ణిత ఎం ఈ ఓ జోషిత రెడ్డి కరస్పాండెంట్ శాన్వి శ్రీ ప్రిన్సిపల్ పూర్ణ తేజస్విని ఉపాధ్యాయులు శ్రీ లాస్య ఏ వర్షిత్ శ్రీ చందన ప్రియ షణ్ముఖ సాయి అభిషేక్ జీ సన్ ఆఫి కీర్తి శ్రీ వర్మ శ్రీ వర్షిత జాస్మిత దర్శిని శిరీష జనని శ్రేష్ట అనన్య శ్రీ మాణిత సాయి వికాస యశ్వంత్ రితిష్య రెడ్డి ఎలిజిబెత్ అమూల్య గన్ మెన్స్ ధనుష్ నాయక్ తనీష్ మాణిక్ దేవ్ చరణ్ తేజ్ కన్నా పర్యవేక్షించి ప్రతిభ కనబరిచిన వారికి షీల్డ్ బహుమతులు అందచేశారు.



# ఉద్యోగులు బకాయిల కోసం తిరగాల్సిన పనిలేదు

**-పదివేల కోట్ల పెండింగ్ బిల్స్ క్లియర్ చేశాం**

**-మిగిలిన పెండింగ్ బిల్స్ త్వరితగతిని చెల్లిస్తాం**

**-ఉద్యోగుల జేఏసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.**



అక్షర విజేత ఖమ్మం:

ప్రభుత్వ ఉద్యోగులు వారి బకాయిల కోసం తిరగాల్సిన పనిలేదని,ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పదివేల కోట్ల బకాయిలను చెల్లించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సచివాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా పనిచేసిన ఉద్యోగులు దాచుకున్న డబ్బు కోసం పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను అర్థం చేసుకొని ఒక నిర్ణయం తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఐదు వేల కోట్ల బిల్స్ పెండింగ్లో పెట్టి వెళ్లిందని, గత 14 నెలల కాలంలో కొంత బకాయిలు జమ అయ్యాయని వివరించారు. పాత, కొత్త పెండింగ్ బిల్స్ 10,000 కోట్లు తమ ప్రభుత్వం క్లియర్ చేసిందని తెలిపారు. మరో ఎనిమిది వేల కోట్ల బకాయిలు మిగిలి ఉన్నాయి అని వివరించారు. రానున్న ఏప్రిల్ నుంచి ప్రాధాన్యత క్రమంలో ప్రతినెల 500 నుంచి 600 కోట్ల వరకు ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్స్ క్లియర్ చేస్తామన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారి సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నెలలో ఏ తేదీలో జీతాలు పడతాయో అర్థం కాని పరిస్థితి ఉండేదని వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల క్రమం తప్పకుండా ఒకటో తారీఖున జీతభత్యాలు చెల్లిస్తున్నామని, రాష్ట్రంలో దాదాపు 13 లక్షల మంది (ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్) సిబ్బంది ఉన్నారని తెలిపారు. కేవలం రిటైర్మెంట్ బెనిఫిట్స్, మెడికల్ తదితర బిల్లును మాత్రమే పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. వీటిని సాధ్యమైనంత త్వరలో క్లియర్ చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల అర్థికేతర సమస్యలు పరిష్కరించడానికి వివిధ క్యాబినెట్ సభ్యులు ఉన్నాయని ఆ సమస్యలు కూడా త్వరలో పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని వివరించారు. తమది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ నాన్ గెజిటెడ్, గెజిటెడ్, వివిధ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలు, మున్సిపల్, వైద్య ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలని కొనసాగిస్తాం

**- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు**



అక్షర విజేత తిరుమలాయపాలెం

ఉద్యమ దళపతి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సభను రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 11న ఖమ్మం నగరంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించడం జరుగుతుంది. సభను జయప్రదం కోరుతూ మండలంలో వివిధ గ్రామాలలో మోటార్ సైకిల్ తో విస్తృతంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం పిండిప్రోలు తన స్వగ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు పాల్గొని మాట్లాడుతు విద్యార్థి దశలోనే మండలంలో భూస్వాములకు. పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడారని నాటి దొర పెత్తందారీ స్వభావంతో ఉన్న%శీ% నాగేశ్వరరావు, భువనసుందర్ రెడ్డిలకు వ్యతిరేకంగా పోరాడారని ఈ దేశంలో ఉన్నటువంటి అర్థ వలస అర్థ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించి ఆ స్థానంలో వ్యవసాయక విప్లవాన్ని ఇరుసుగా చేసుకుని కార్మిక వర్గ నాయకత్వాన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని భావించి అందుకు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పందానే సరియైన మార్గమని అది ప్రతిఘటన ఉద్యమ సిద్ధాంత అవగాహనతోనే సాధ్యమవుతుందని 1968లో అజ్ఞాతంలోకి వెళ్లాడు గోదావరి లోయ పరివాహ ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలు ఏర్పాటు చేసి ఆ దళాలకు అధిపతిగా ఉంటూ పేదలకు10 లక్షల ఎకరాలు భూములు పంచడం జరిగిందని అయన అన్నారు. భారత కార్మిక సంఘాల సమైక్య (ఇఫ్ట్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ మాట్లాడుతు ఆనాడు పార్టీలో అతివాదులకు. అవకాశవాదులకు. చీలిక వాదులకు. వ్యతిరేకంగా పోరాడారని అయన అన్నారు పార్టీలో ఆయన జీవితాంతం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గానే ఐక్యంగా పార్టీని కాపాడారని అంతేకాదు దేశంలో ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యలు పరిష్కారం కావాలంటే పార్టీకి ప్రజా సంఘాలు ఉండాలని ప్రజా సంఘాలు పెట్టి ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి విద్యా వైద్యం పంటలకు గిట్టుబాటు ధరలు ఫీజు రియంబర్స్ మెంట్ కార్మిక సమస్యలు భూ సమస్యలు తాగునీటి కోసం సాగునీటి కోసం ప్రాజెక్టుల నిర్మాణం కోసం అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. రవన్న ఎంచుకున్న కర్తవ్యాన్ని పరిపూర్తి చేయటం కోసం న్యూడెమోక్రసీ కార్యకర్తలు ముందుకు కదలాలని అలా కదిలిన రోజే ఆయనకు మన అర్పించే నిజమైన నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు విప్లవ కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, జిల్లా నాయకులు వెంకట్రామిరెడ్డి, ఐ ఎంకన్న,షేక్ సుభహాన్,వివి రావు, సుదర్శన్ ,కలకొండ సురేష్,గొర్రెపాటి వీరస్వామి ,అచ్చ ఉప్పలయ్య, నాగయ్య ,బ్రహ్మాచారి ,షబ్బీర్, పేర%శీ% వెంకటేశ్వర్లు ,జానకిరమయ్య,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర






**-స్త్రీలను గౌరవించే చోట శాంతిసౌభాగ్యాలు విలసిల్లుతాయి**

**-బాలవికాస ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

అక్షర విజేత వర్ధన్నపేట

పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుందని,కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల వికాస మహిళాభివృద్ధి అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి కేక్ కట్ చేయించి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బాలవికాస తరపున కష్టపడుతూ తన కుమారున్ని ఆర్మీలోకి చేర్చి దేశ పౌరునిగా తీర్చిదిద్దిన తల్లి సుగుణవ్వను ఎమ్మెల్యే శాలువా కప్పి సత్కరించారు.అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజును, బాలవికాస కన్వీనర్లను శాలువా కప్పి సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ శక్తి స్వరూపిణి స్త్రీ,బహుకృత రూపిణి స్త్రీ,బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ,మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అని అన్నారు.తల్లిగా, తోబుట్టువుగా,భార్యగా,బిడ్డగా భిన్నరూపాలలో స్త్రీమూర్తి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివని తెలిపారు.మహిళామణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదన్నారు.ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పుకొంటుంటామని అది సత్యమన్నారు.స్త్రీలను గౌరవించే చోట శాంతిసౌభాగ్యాలు విలసిల్లుతాయని అన్నారు.మానవ జాతికి మహిళ ఒక వరం. మహిళాభ్యుదయానికి చిత్తశు ద్ధితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధుగా ఆదరణ పొందుతుందన్నారు.బాలవికాస సంస్థ నుంచి సుగుణవ్వ ఎలాగైతే కష్టపడి ఆమె కొడుకును ఆర్మీకి పంపించి దేశ సైనికులు తయారు చేసిందో మీరు కూడా శ్రీ శక్తి మహిళా శక్తితో ధైర్యాన్ని పెంపొందించుకునే ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిపిసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,వర్ధన్నపేట పాక్స్ చైర్మన్ కొడకొని రాజేష్ ఖన్నా,వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆబ్బిడి రాజిరెడ్డి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,టౌన్ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్,వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తూల్ల రవి,మాజీ కౌన్సిలర్ సమ్మెట సుధీర్ గౌడ్,సీనియర్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి,ఎం.డి అఫ్సర్, పోశాల వెంకన్న గౌడ్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,పాక సుజాత, బాలవికాస సంఘం సభ్యులు,మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్యూటీ పార్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

**-44,45 వ వార్డు మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేసిన బ్యూటీ పార్లర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మన్నెం పద్మావతి, 45 వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్నిరంగాలలో విజయం సాధిస్తున్నారని బ్యూటీ పార్లర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, స్టార్ బ్యూటీ పార్లర్ నిర్వాహకులు మన్నెం పద్మావతి, 45 వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను బ్యూటీ పార్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యానగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 44, 45 వ వార్డులలో విధులు నిర్వహిస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా రంగంలో మహిళలు అద్భుతంగా రాణించగలరని అన్నారు. పారిశుధ్య కార్మికులు నిత్యం మనకు సేవలు అందిస్తున్నారని, వారి సేవలను గుర్తిస్తూ మహిళా దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించామని అన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. పారిశు ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసి బహుమతులు అందజేసినారు.

ఈ కార్యక్రమంలో ఉమా బ్యూటీ పార్లర్ నిర్వాహకులు ఉమారాణి, సుధా బ్యూటీ పార్లర్ రోజా, బాల కేంద్రం నిర్వాహకులు రాధాకృష్ణ, సాధన, జ్యోతి, శ్రీకల, రిజ్వాన, మునీభి, దాక్షాయణి తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడు





అక్షర విజేత ఖమ్మం:

ఖమ్మం గట్టయ్య సెంటర్ మజీద్ ఈ హాలీమా ఖతున్ నందు ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు.రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ముస్లిం మైనారిటీ సోదరులందరు ఎంతో నిష్టతో ఈ రంజాన్ మాసం ఉపవాస దీక్షలు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,టౌన్ అధ్యక్షుడు షంసుద్దీన్,మజీద్ కమిటీ సభ్యులు మస్జిద్ కమిటీ సభ్యులు ఎండి సాబీర్ పాషా,ఎండి మన్నాన్,ఎండి రజాక్,ఎండిఖాజా,నయీమ్,ఆఫీస్,జవాద్,అబ్దుల్ గఫార్,ఖాజా మెనుద్దీ,అబ్బాస్,ముజాహిద్,తోసీఫ్,పిరోజ్ ,మున్నా,చోటు,చంటి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డికి ఘన సన్మానం

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట: సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డిని శనివారం హైటెక్ బస్టాండ్ ఫోర్ వీలర్ అసోసియేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరికంటి అంబేద్కర్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మరికంటి అంబేద్కర్ మాట్లాడుతూ మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా గత 40 సంవత్సరాలుగా తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గం పార్టీని బలోపేతం చేశారని అన్నారు. ఎనాడు పదవులు ఆశించకుండా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేసిన కొప్పుల వేణారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశము కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైటెక్ బస్టాండ్ ఫోర్ వీలర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కలకోట్ల ప్రసాద్, కోశాధికారి కొండూరు వీరయ్య, ఉపాధ్యక్షులు దేవ్ దేవత శివ, అక్కినపల్లి శ్రీను, ఉదయ్ రెడ్డి, గుండు నరేష్, పిల్లల శ్రీను, సిద్ధప్ప, జగ్గారెడ్డి, శేఖర్, సాయి, వెంకట్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహిళల దినోత్సవం వేడుకలు



అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది, మహిళా దినోత్సవం సందర్భంగా మక్తల్ నియోజకవర్గం ఆడబిడ్డలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ,ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో మహిళా డాక్టర్లకు %డ% స్టాఫ్ నర్సులకు %డ% శానిటేషన్ వర్కర్స్ కు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఇట్టి సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకుల ప్రసంగిస్తూ కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎంతోమంది కరోనా బాధితులను ప్రాణాలు కాపాడిన డాక్టర్లకు %డ% నర్స్ లకు %డ% శానిటైజర్స్ వర్కర్స్ కు సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తూ సన్మానానికి అవకాశం కల్పించినందుకు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ వినుత కి ధన్యవాదాలు తెలపడం జరిగింది, యత్ర నార్యస్తు పూజ్యంతే రమ%టా%తే తత్ర దేవతాం, మహిళలను గౌరవించే చోట దేవతలు నివసిస్తారు అన్నారు. పూర్వులు, మన పురాణాలలో మహిళను శక్తి స్వరూపునిగా వర్ణించారు, సమాజానికి మొదటి గురువు మహిళా, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ అంతర్జాతీయ ప్రఖ్యాతలు పొందుతున్నారు, తెలంగాణ తల్లి స్ఫూర్తిగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నేడు ప్రారంభిస్తున్నారు, ఇట్టి సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు %డ% సివిల్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మహిళా దినోత్సవం




అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.విద్య,వైద్య,శిశు సంక్షేమ,వెలుగు రంగాలకు చెందిన మహిళలను తపస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మక్తల్ మండల విద్యాధికారి అనిల్ గౌడ్ మాట్లాడుతూ స్త్రీ అంటే ప్రకృతి ఇచ్చిన ప్రేరణకు మూలమని, తల్లిగా, భార్యగా, సోదరిగా, కూతురిగా జీవితంలోని ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళా అని, స్త్రీ ఉనికి లేనిదే జీవం లేదని, ప్రపంచంలోని ప్రతి విజయం వెనక ఒక బలమైన సాధికారత గల మహిళ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, రాకేష్ కుమార్, కృష్ణ మండల అధ్యక్షులు నరసింహులు మరికల్ మండల ప్రధాన కార్యదర్శి శివశంకర్ సంఘ బాధ్యులు వెంకట్ రాములు,రాముగౌడ్, రాజగోపాల్, జగదీష్ ,అనిల్ రెడ్డి, శివరాజ్ ,సురేష్ మహిళా ఉపాధ్యాయులు సుభాషిని జ్ఞానేశ్వరి ,వీణ,సవిత ,తిరుమల ,సౌమ్య, శాంతలక్ష్మి,అనిత,శివజ్యోతి,ప్రతిభ,మహేశ్వరి, గీత,సౌమ్య మానస,స్వప్న,సుగుణ, సరిత,శాంత,పావని,ఏఎన్ ఎమ్ వెంకటేశ్వరమ్మ,అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి,ఆశ కార్యకర్తలు లావణ్య, లక్ష్మి ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## బ్లడ్ క్యాన్సర్ తో చికిత్స పొందుతున్న చిన్నారి..

### -ఆపన్న హస్తం కోసం చిన్నారి తలిదండ్రుల ఎదురుచూపు




ఆర్మూర్ బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం పచ్చల నడకుడ గ్రామానికి చెందిన 10 సంవత్సరాల వయసున్న ముస్కు నిఖిలేష్ కొన్ని నెలలుగా మిక్స్ ఫినోటైఫ్ ఆక్యూట్ లుకిమియా (బ్లడ్ క్యాన్సర్) రోగంతో బాధపడుతున్నాడు. ఈ చిన్నారి పచ్చల నడుకుడకు చెందిన ముస్కు నవీన్-మనోజ దంపతులకు చెందిన సంతానం కాగా, కుమారుడు నిఖిలేష్, కుమార్తె వైష్ణిక ఉన్నారు. పచ్చల నడకుడ కు చెందిన నిఖిలేష్ హైదరాబాదులోని యశోద ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆపన్న ఆస్థాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ కుటుంబం అసలే పేదరికం.. దానికి తోడు ఆ చిన్నారి అనారోగ్యం బారిన పడటం.. దీంతో ఆ కుటుంబం పై పూర్తిగా ఆర్థిక భారం పడుతుంది. హైదరాబాదులో ఆ చిన్నారి రోగాన్ని నయం చేసేందుకు ఖరీదైన యశోద ఆసుపత్రికి వెళ్లి వైద్య చికిత్స అందించాల్సిన పరిస్థితి తలెత్తింది. కానీ కేవలం ఐదు రోజులకే ఆసుపత్రిలో డబ్బులు చెల్లించేందుకు ఆ కుటుంబానికి ఆర్థిక భారంతో దయనీయ పరిస్థితి తయారయింది. కేవలం ఐదు రోజుల్లోనే ఆ చిన్నారి నిఖిలేష్ చికిత్స కోసం ఆసుపత్రిలో 15 లక్షల రూపాయలను జమ చేసిన, బాకీలు తెచ్చిన డబ్బులతో ఆ పేద కుటుంబం వారి సుపుత్రుడి ఆరోగ్యం కోసం వెచ్చించారు. ఇంకా ఆ చిన్నారి రోగం పూర్తిగా నయం అయ్యేందుకు 60 లక్షల అవసరం ఉన్నట్లు యశోద ఆసుపత్రి వైద్య బృందం తెలిపినట్లు ఆ చిన్నారి కుటుంబం ఆవేదన చెందుతుంది. చిన్నారి తండ్రి నవీన్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన దుబాయ్ వెళ్లి చిన్నారి రోగం విషయం తెలుసుకొని ఇటీవలే వారం కిందట స్వదేశానికి వచ్చి హైదరాబాదు లోని యశోద ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఈ చిన్నారి రోగం నయం చేసేందుకు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి ఆపన్న హస్తాలను అందించాలని ఆ ఇరువురు దంపతులు కోరుతున్నారు.

# ఉపాధి హామీ పనుల ద్వారా కాల్వలు బాగుచేయాలి









**-రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి...**
**-వేసవిలో ప్రజలకి త్రాగునీరు అందించాలి.**
**-ప్రజాప్రతినిధులు,అధికారులు క్షేత్ర స్థాయి లో సమస్యలు గుర్తించాలి.**
**-రాష్ట్ర రోడ్లు, భవనములు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.**
**-చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి.**
**-రైతాంగం కోసం అధికారులు అహర్నిశలు కృషి చేయాలి.**
**-వేసవిలో ప్రజల కష్టాలను తీర్చాల్సిన భాధ్యత అధికారులపై ఉంది.**
**-అధికారులు, ప్రజాప్రతినిధులు అందరం కలిసి ఉమ్మడి నల్గొండ జిల్లాను అభివృద్ధి లో ముందంజలో ఉంచుదాం.**
**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మంత్రి ఉమ్మడి నల్గొండ**
**- జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు.**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

చివరి ఆయకట్టు వరకు త్రాగునీరు అందేలా అధికారులు ప్రణాళికలు సిద్దం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. శనివారం నల్గొండ కలెక్టరేట్ లో ని ఉదయదీత్యా భవన్ లో రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో కలిసి వ్యవసాయ శాఖ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు సభధ్యక్షత న ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే లతో,కలెక్టర్లు, అధికారులతో వేసవిలో త్రాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సభాధ్యక్షులు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా అధికారులు అహర్నిశలు కృషి చేస్తూ వరిపంట చివరి దశ లో ఉన్నందున సాగునీరు ఎక్కడ అవసరం ఉంటుందో అక్కడికి వంతుల వారీగా సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం చేసుకుంటూ వేసవిలో త్రాగునీరు, సాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేసుకుంటూ ప్రజల కష్టాలను తీర్చాల్సిన భాధ్యత అధికారులపై ఉందని తెలిపారు.రాష్ట్ర శాసన మండలి చైర్మన్ సూచనల మేరకు వేసవిలో త్రాగునీరు సమస్య లేకుండా కలెక్టర్ ల వద్ద అలాగే ఎమ్మెల్యే లకి కొంచెం బడ్జెట్ ఉండేలా ముఖ్యమంత్రి తో మాట్లాడి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే లు సూచించిన న్యాయబద్ధమైన పనులను తుచా తప్పకుండా అధికారులు పాటించాలని సూచించారు.ప్రజాప్రతినిధులుఅధికారులు అందరం కలిసి ఉమ్మడి నల్గొండ జిల్లాను అభివృద్ధి చేసుకొని ముందంజ లో ఉండేలా కృషి చేద్దాం అని అన్నారు.

**ఉపాధి హామీ పనులు ద్వారా కాల్వలు బాగు చేయాలి.**

ఉపాధి హామీ పనుల ద్వారా కాల్వలు బాగుచేసి చివరి వరకు సాగునీరు సరఫరా చేయాలని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీ లు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నందున వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా సుచేందుకు కలెక్టర్ లకి, ఎమ్మెల్యే లకి కొంచెం బడ్జెట్ కేటాయించాలని సూచించారు.

**వేసవిలో త్రాగునీరు ఎద్దడి లేకుండా చూడాలి..**

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్బంగా మహిళ అధికారులకి శు భాకాంక్షలు తెలుపుతూ వేసవిలో త్రాగునీరు ఎద్దడి లేకుండా చూడాలని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయి లో పరిశీలిస్తూ వేసవిలో అధిక డిమాండ్ ఉండే త్రాగు నీరు , సాగు నీరు, విద్యుత్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అన్నారు. డి యమ్ ఎఫ్ టి నిధులు, అలాగే ఎమ్మెల్యే ల ఎస్ డి ఎఫ్ నిధులు కేటాయించి వేసవిలో త్రాగునీరు సమస్య పరిష్కరించేలా చూడాలని అన్నారు.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ నియోజకవర్గం లో తండాలలో త్రాగు నీటి సమస్య ఎక్కువ ఉంటుంది కాబట్టి అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటించి ఎక్కడెక్కడ బోర్లకి, పైప్ లీకేజ్ లకి మరమ్మత్తులు చేపించాలో గుర్తించి పరిష్కరించాలని ప్రజలను ఆదుకోవాలని సూచించారు. ఎస్ ఆర్ ఎస్ పి ద్వారా నూతనకల్ వరకు నీరు వచ్చేలా చూడాలని కాల్వలు బాగు చేయాలని తెలిపారు.కోదాడ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ వేసవిలో మోతే మండలంలో త్రాగునీరు సమస్య ఎక్కువ ఉంటుందని దానిని పరిష్కరించాలని, బాలాజీనగర్ వద్ద పవర్ స్టేషన్ అవసరం ఉందని మంజూరు చేయాలని అన్నారు.రోడ్లు వేసినప్పుడు త్రాగునీరు పైప్ లు పగులుతున్నాయని కాంట్రాక్టర్ మాత్రం మాకు సంబంధం లేదని అంటున్నారుని అందువల్ల త్రాగునీరు సరఫరాలో సమస్య ఏర్పడుతుందని లీకేజ్ పైప్ ల సమస్యను పరిష్కరించాలని సూచించారు.ఎస్ ఆర్ ఎస్ పి ద్వారా మోతే మండలానికి ఈరోజే నీరు చేరిందని మునగాల మండలానికి మరో రెండు రోజుల్లో చేరుతాయని ఎప్పుడు నీరు వస్తుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారని అగ్రికల్చర్, ఇరిగేషన్ అధికారులు సమన్వయము చేసుకుంటూ ఎక్కడ అయితే నీరు లేక పొలాలు ఎండుతున్నాయో గుర్తించి నీరు సరఫరా చేయాలని తెలిపారు.అంతకుముందు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిపిటి ద్వారా వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా త్రాగునీరు , సాగు నీరు , విద్యుత్ సరఫరా గురించి వివరిస్తూ జిల్లాలో 475 గ్రామ పంచాయతీలు, 5 మున్సిపాల్టీలు, 819 హ్యాబిటేషన్స్ లలో 2.27 లక్షల గృహాలు ఉన్నాయని 705 అవాసాలు గ్రీన్ జోన్ లో, 79 ఆరెంజ్ జోన్ లో, 32 ఎల్లో జోన్ లో, 4 ఆవాసాలు రెడ్ జోన్ లో ఉన్నాయని మున్సిపాల్టీలలో ప్రతి వ్యక్తికి 135 లీటర్లు, గ్రామాలలో 100 లీటర్లు సరఫరా చేస్తున్నామని తెలిపారు. గ్రామాల, వార్డుల వారీగా సమీక్షలు నిర్వహించి సమస్యలు గుర్తించటం జరిగిందని సుమారుగా 600 చేతి పంపులు, 82 మోటార్స్, 16 బావులకు చిన్న చిన్న మరమ్మత్తులు ఉన్నాయని వాటిని పరిష్కరించటానికి 4.35 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేశామని, స్పెషల్ డ్రైవ్ కింద గ్రామాలు, మున్సిపాల్టీ లు, డివిజన్లు వారీగా సమీక్షలు నిర్వహించి 109 అవాసాలలో సమస్యలు గుర్తించామని వాటిలో 20 అవాసాలలో సమస్యలు పరిష్కరించామని మిగిలినవి పరిష్కరించాటానికి ప్రణాళికలు ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లాలో విద్యుత్ సరఫరా లో ఎలాంటి సమస్య లేదని 3.27 లక్షల గృహ కనెక్షన్స్ , వ్యవసాయ పంపులకి 1.5 లక్షల కనెక్షన్స్ , ఇండస్ట్రీయల్ కి 3000,కమర్షియల్ 43,000 కనెక్షన్స్ ఉన్నాయని వాటికి విద్యుత్ అవసరం ఎంత ఉంటే అంత సరఫరా చేయుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.జిల్లాలో నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా 2 లక్షల ఎకరాలలో ఇప్పటికే నాలుగు విడతలలో నీరు విడుదల చేశామని మరో రెండు విడతలలో నీరు వదిలితే క్రాప్ సీజన్ అయిపోతుందని తెలిపారు.మూసీ ద్వారా ఆన్ ఆఫ్ పద్దతిలో నీరు విడుదల చేస్తున్నామని అలాగే ఎస్ ఆర్ ఎస్ పి ద్వారా 2.13 లక్షల ఎకరాలకి ఆన్ ఆఫ్ పద్దతిలో సాగునీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు.ఇప్పుడు 5వ విడుత తడి విడుదల చేయాలని మరొక్క విడుతలో తడి ఇస్తే పంట కాలం ముగుస్తుందని రెవిన్యూ, పోలీస్,అగ్రికల్చర్,ఇరిగేషన్ శాఖ లు సమన్వయం చేసుకుంటూ నీరు విడుదల చేస్తున్నామని పంటలు పొట్ట దశలో ఉన్నందున కొంచెం ఎక్కువ నీటి ప్రవాహం విడుదల చేయాలని మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు.అనంతరం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్బంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని,నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలను మంత్రులు, ఎమ్మెల్యేలు సన్మానించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ పి రాంబాబు, డి ఆర్ డి ఓ పిడి అప్పారావు, డిపి ఓ యాదగిరి,ఇరిగేషన్ సీ ఈ రమేష్, టి ఎస్ ఎస్ పి డి సీ ఎల్ ఎస్ ఈ ప్రాంక్లిన్ , అగ్రికల్చర్ అధికారి శ్రీధర్ రెడ్డి,ఇంట్రా శ్రీనివాసరావు, భగీరథ ఇంజనీర్ అరుణాకర్ రెడ్డి,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికులకు ఎస్ టి యు టి ఎస్ జిల్లా శాఖచే సన్మానం

అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్ టి యు టి ఎస్ నారాయణపేట జిల్లా శాఖ తరపున మక్తల్ మున్సిపాలిటీ లోని కార్మిక సోదరీమణులకు శాలువులతో సన్మానించి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ టి యు టి ఎస్ తరపున వారికి సన్మానించడం పట్ల వాళ్ళు చాలా ఆనందం వ్యక్తం చేశారు, మహిళలను గుర్తించి వారికి సన్మానం చేసినందుకు మనస్పూర్వకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ రామ్ గోపాల్ నీలి శ్రీనివాస్,కృష్ణయ్య , బాలప్ప,తోటి ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



# 50 ఏళ్లుగా లయోలా పాఠశాల విద్యను అందించడం అభినందనీయం



-మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

-ఘనంగా లయోలా స్కూల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

-మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఘన సన్మానం

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

50 ఏళ్లుగా ఎలాంటి వివాదం లేకుండా యాజమాన్యం లయోలా పాఠశాలను నిర్వహించి విద్యను అందించడం అద్భుతమైన విషయమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం లయోలా స్కూల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు 1975–2025 బ్యాచుల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. చిన్ననాటి లయోలా పాఠశాలలో చదివిన మిత్రులు కలుసుకొని సంతోషాలు పంచుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుందని తెలిపారు. బాల్యం నాటి మధుర క్షణాలను జ్ఞాపకాలను గుర్తుచేసుకోనేలా ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు. లయోలా పాఠశాల ప్రారంభంలో గ్రామీణ ప్రాంతాల్లో డ్రాప్ ఔట్స్ ఎక్కువగా ఉండేవని, మంచి విద్యను అందిస్తూ వివిధ రంగాల్లో ఎంతోమందిని స్థిరపడేలా పాఠశాల యాజమాన్యం చేసిన కృషి ఎనలేనిదన్నారు. విద్య అనేది విజ్ఞానాన్ని, వివేకాన్ని, మనిషిని, మేధావిగా, ఉన్నతమైన వ్యక్తులుగా ఉండేలా దోహదం చేస్తుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని





పురస్కరించుకొని ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు. ఆయా బ్యాచ్ లకు చెందిన విద్యార్థులు తమ తమ గురువులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి మధురమైన క్షణాలను ఆస్వాదించారు. కార్యక్రమంలో లయోలా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ లూయి దాస్, ప్రిన్సిపల్ ఫాదర్ సునీల్, కోర్ కమిటీ ప్రెసిడెంట్ ఆకారపు రమేష్, వైస్ ప్రెసిడెంట్ పుట్ట కిషోర్, సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ పారిశ్రామికవేత్త చలసాని శ్రీనివాసరావు, రాచర్ల కమలాకర్, లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ కోర్ కమిటీ నాయకులు ఎం, జావీర్ అమల్, జి, కృపారావు, పి, ఆనంద, రావు వెంకట్ రెడ్డి, బానోతు శ్రీధర్, ఎస్, శంకర్,వి, సైదిరెడ్డి, బి, పురుషోత్తం రెడ్డి, గుర్రం సత్యనారాయణ రెడ్డి, దేవరశెట్టి జనార్దన్, సైధి రెడ్డి, మద్ది శ్రీనివాస్ యాదవ్, బూర శేఖర్, శ్రీధర్, పూర్వ విద్యార్థులు విద్యార్థిని, విద్యార్థులు వేలాది మంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



అక్షర విజేత తిరుమలాయపాలెం

సృష్టికి మూలం స్త్రీ.. మగువ లేనిదే మనుగడ లేదు. అమ్మలా.. ఆలిలా.. అక్కలా.. చెల్లిలా.. చెలియలా... ఇలా ఒక్కటేమిటి.... అన్ని బంధాల్లో తనదైన ముద్ర వేస్తుంది స్త్రీ. అంతర్జాతీయ మహళా దినోత్సవ వేడుకలు తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ... అట్టహాసంగా జరిగాయి. ఎక్కడ చూసినా.. మహిళల సన్మానాలతో సంబరాలు అంబరాన్నంటాయి. వేదికలన్నీ స్త్రీ శక్తి ఘనతను చాటుతూ మారుమోగాయి. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మెడికల్ సూపర్ డెంట్ డాక్టర్ కృపా ఉషశ్రీ ఆస్పత్రి సూపర్ వైజర్ లు కుమారిని సిబ్బంది ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,స్త్రీలు ప్రతి కష్టాన్ని ధైర్యంగా ఎదుర్కుంటూ ముందుకు సాగాలని హితవు పలికారు.కుటుంబ ఎదుగుదలతో కీలకపాత్ర పోషిస్తుంది అని ఆ కుటుంబం ఎంతగానో ఎదగటానికి కృషి చేస్తుంది అని



అన్నారు మహిళ అంటే ఆదిపరా శక్తి అని మహిళలు ఏ రంగంలోనూ తక్కువ కాదని విద్య, వైద్య, రాజకీయం, లాయర్, క్రీడలు అంతరిక్షం అంతేకాకుండా చివరకు ఇంటి బాధ్యతలను నిర్వర్తించే ఒక గృహిణిగా అన్ని రంగాలను ఒక మహిళ సక్రమంగా తన బాధ్యతను నిర్వర్తిస్తుంది.. అటువంటి శ్రీ మూర్తిని గౌరవించే సంస్కృతి కాదు మనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ మెడికల్ సిబ్బంది సూపర్ వైజర్ లు తదితరులు పాల్గొన్నారు





# ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో శనివారం సూర్యాపేట జిల్లా కోర్టు న్యాయ మూర్తులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కోర్టు న్యాయమూర్తులు ఇన్చార్జి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ డాక్టర్ ఎం శ్యాంశ్రీ, డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ



సెక్రెటరీ పి.వాణి, సీనియర్ సివిల్ జడ్జ పర్వీన్ కౌసర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ గోపు రజిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ అపూర్వ రవళి లను బొకేలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాతి సవేంద్ర కుమార్, అధ్యక్షులు బొమ్మ గాని శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తొగిటి మురళి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుగులోతు రాజారాం, ఉపాధ్యక్షులు తాజు ద్దీన్,కుమారస్వామి, వెంకటేశ్వర్లు,బానోతు సతీష్ బానోతు ప్రతాప్, వజీర్, ఓర్సు రాజు లు న్యాయాధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్డీవో ఆకస్మిక తనిఖీలు కూల్చివేసిన అక్రమ నిర్మాణాలు

-ప్రభుత్వ భూములు కబ్జా చేసిన కబ్జాదారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించిన తాసిల్దార్ హసీనా..






అక్షర విజేత /మేడిపల్లి

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో సర్వే నెంబర్ 63/ 26 టు 38 ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదుల మేరకు కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా అనేక అక్రమ కట్టడాలను గుర్తించి పూర్తిగా కూల్చివేయడం జరిగింది.

దేవేందర్ నగర్ కాలనీ సర్వేనెంబర్ 63/1లో కూడా అక్రమంగా నిర్మించిన ఇల్లును పాక్షికంగా తొలగించారు.తాసిల్దార్ హసీనా మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న కబ్జాదారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ మరియు కుమార్ జానకిరామ్ పాల్గొన్నారు ..



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు.

అక్షర విజేత:రఘునాథపల్లి:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మర్కాల యాదిరెడ్డి గారి జన్మదిన సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమ చైర్మన్ లయన్ మర్కాల శైలజా యాదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ పంచాయితీ లో పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లయన్ మర్కాల యాదిరెడ్డి మాట్లాడుతూ ఈ అనంత విశ్వంలో మహిళా మూర్తులు తల్లి గా, చెల్లిగా, అర్ధాంగి గా మరియు వివిధ వృత్తుల్లో పని చేస్తూ అన్ని రంగాల్లో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా ఉంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కె ప్రదీప్ కుమార్ కోశాధికారి కోళ్ళ రాజు పూర్వ అధ్యక్షులు శంకర్ రెడ్డి సభ్యులు కృష్ణ కుమార్, రహీం, శ్రీనివాస్ కడారి, మహేందర్ రెడ్డి, మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## నారాయణ స్కూల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల నారాయణ ఒలంపియాడ్ స్కూల్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో భాగంగా ఆ పాఠశాల టీచర్లు, పేరెంట్స్ కు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ ఏజీఎం రమేష్ రెడ్డి మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు రాణించాలని ఆకాంక్షించారు.నేడు మహిళలు ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ ప్రత్యేక గుర్తింపును పొందుతున్నారని అన్నారు.తమ పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యాబోధనను అందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం క్రీడా పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పలత, శ్వేత, వైస్ ప్రిన్సిపాల్ వైష్ణవి, కల్పన, టీచర్లు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.





## అర్ధరాత్రి కారు బీభత్సం..

- కూరగాయల గుడిసెల పైకి దూసుకుపోయిన కారు..
- తప్పిన ప్రమాదం..



– వేములవాడ

వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ లో గల ధోబి ఘాట్ వద్ద కూరగాయల విక్రయానికి కోసం కొంతమంది గుడిసెలు వేసుకొని కూరగాయలు విక్రయిస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి తాగిన మైకంలో ఇద్దరు యువకులు అతివేగంగా సుజుకి బెలినో టీ ఎస్ 08 జె ఎల్ 43 07 కారు ధోబి ఘాట్ మూలమలుపు వద్ద అదుపుతప్పి పక్కనే ఉన్న కూరగాయల కోసం వేసుకున్న గుడిసెలపై బోల్తా పడింది. కారు మొత్తం వెనుక ముందు నుజ్జు నుజ్జు అయ్యింది. పక్కనే ఉన్న స్థానికులు గమనించి కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులను బయటకు తీశారు. ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అదే ఉదయం పూట జరిగి ఉంటే పెద్ద ఎత్తున ప్రాణహాని జరిగేదని స్థానికులు భావిస్తున్నారు. మద్య మత్తులో అతివేగంగా వాహనాన్ని నడిపిన వ్యక్తులను పోలీసులు బ్రీత్ అనలైజర్ తో పరీక్షించకపోగా.. కేసు నమోదు చేయకపోగా బోల్తా పడిన కారును గమనించి ఫోటోలు తీసారే తప్ప వివరాలను ఆరా తీయలేదని పోలీసులపై విమర్శలు వేలువెత్తుతున్నాయి. అధికారం.. అర్థబలం ఉన్న వారికి కొమ్ముకాస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదే సాధారణ పౌరుడు చేసి ఉంటే పోలీసులు చూసి చూడనట్లు వదిలేసి వారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. బోల్తా పడిన బెలినో కారును అక్కడి నుండి ఆ యువకులు తరలించారు. ఈ ప్రమాదంపై స్థానిక పోలీసులు ప్రమాదానికి గల కారణాలను పోలీసులు విచారణ చేస్తారు చేయరు వేచి చూడాల్సిందే.

# ఈ ఆధునిక ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి ఎమ్మెల్యే జారే





### -అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఫేస్బుక్ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అక్షర విజేత అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో నిర్వహించిన సమావేశాలలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు వేడుకలకు మాత్రమే పరిమితం కాదని మహిళల హక్కులను గుర్తిస్తూ వారు సాధించిన విజయాలను తెలియచేశారు, మహిళలు ఎంతో మార్పు చెందిన ఈ ఆధునిక ప్రపంచంలో కుటుంబానికి మాత్రమే పరిమితం కాకుండా దేశ అభివృద్ధికి తమ పాత్ర పోషిస్తూ కేంద్రబిందువులుగా నిలుస్తున్నారన్నారు. చరిత్రను పరిశీలిస్తే రాణి రుద్రమదేవి సావిత్రీబాయి పూలే ఇందిరాగాంధీ లాంటి అనేకమంది తమ ప్రతిభతో ధైర్యసాహసాలతో అంకితభావంతో ప్రపంచానికి మార్గదర్శకులుగా నిలిచారని పేర్కొన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధి కోసం వారు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం అవ్వడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరింత కృషి చేస్తుందని తెలిపారు మహిళలకు సమాన అవకాశాలు అందిస్తూ ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. మహిళల భద్రతను పరిరక్షిస్తూ మహిళలు భయపడకుండా స్వేచ్ఛగా జీవించే సమాజాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈసందర్భంగా తెలిపారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల మహిళా కమిటీ సభ్యులను గ్రామ మహిళా కమిటీ సభ్యులను మహిళాఉద్యోగులు ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. నంద్రు రమేష్. పణి. బాబి. నవీన్. అశోక్. తదితరులు పాల్గొన్నారు,

# కేఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు








అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని కాపేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 250 మంది మహిళలతో వెంకటాపురం అంబేత్కర్ సెంటర్ నుండి భారీ ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం కనులకు కనువిందుగా వివిధ కార్యక్రమాలతో దాదాపు మధ్యానం మూడు గంటలవరకు నిర్వహించటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పలువురు మహిళలను వారియొక్క ప్రతిభను గుర్తించి వారిని సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో చైల్డ్ డెవలప్మెంట్ అథారిటీ నుండి హరికృష్ణ , సీత దేవి, శివ, సూర్యనారాయణ, %ఝటవస% సంస్థ డైరెక్టర్, కేజీబీవీ టీచర్ శిరీష మేడం,వెంకటాపురం ఫాదర్ పలువురు ప్రముఖులు వివిధ విభాగాల నుండి హాజరు కావటం జరిగింది. ముఖ్యం గా 300 మహిళలు పలు ప్రదేశాలనుండి వచ్చి %ఝటవస% చేస్తున్న కార్యక్రమాలను అభినందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం పలు ఆటపాటలు, డ్యాన్స్ లు,మరియు కరాటే విన్యాసాలతో ఎంతో మంది నీ ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహిళా సాధికారత అవసరం అని, అన్ని విభాగాలలో మహిళలు ముద్దుండాలి అని, వారియక్కో అభివృద్ధి కోసం గవర్నమెంట్ ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమం మహిళా దినోత్సవ కేక్ కట్టింగ్ తోటి ముగిసింది.%ఝటవస% సంస్థ వారు మహిళదినోత్సవం సందర్భం గా అందరికీ బహుమతులు ఇచ్చి వారిని ప్రోత్సహించడం జరిగింది

# నీ కష్టంలో మేముంటాం

### -టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి

### - జర్నలిస్ట్ తిరుపతిరావుకు టీజేఎఫ్ భరోసా



అక్షర విజేత ఖమ్మం:

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న టీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యుడు పేరబోయిన తిరుపతిరావును జిల్లా యూనియన్ ప్రతినిధులు శనివారం పరామర్శించారు. తిరుపతిరావు బాధపడకు నీ కష్టంలో మేముంటామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, టీఎస్ చక్రవర్తి, యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావుతో పాటు జిల్లా యూనియన్ నాయకులు అడపాల నాగేందర్, ఉదయ్, మందుల ఉపేందర్ భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆపరేషన్ విధానము, అయ్యే ఖర్చు ఇతర అంశాలపై వాకబ్ చేశారు. రెండు కిడ్నీలలోనూ రాళ్లు ఉన్నాయని ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యుల బృందం తెలియజేసింది. చికిత్స ఖర్చుతో కూడుకున్నది కావడంతో తిరుపతిరావు కష్టాలను పంచుకునేందుకు జర్నలిస్టుల బృందం ముందుకొచ్చింది. తిరుపతిరావు పూర్తిగా కోలుకునేంతవరకు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. తిరుపతిరావు ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అల్లం నారాయణ సార్ దృష్టికి తీసుకెళ్లగా వైద్య ఖర్చులు భరిస్తామని పూర్తిగా కోలుకునే వరకు అండగా ఉండాలని, అవసరమైతే రాష్ట్ర యూనియన్ కూడా తిరుపతిరావుకి అండగా ఉంటుందని అభయమించారు. తక్షణ సహాయంగా తిరుపతిరావు 20వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, శ్రీదర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, ముత్యాల కోటేశ్వరరావు, మూల జీవన్ రెడ్డి, పానకాలరావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, నరేష్, నల్లమోతు శ్రీనివాస్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.